
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 15, ఆగష్టు 2024 16 పేజీలు


2లో...



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సంవత్సరం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని ఇందుకు గాను స్టేజీ అలంకరణ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు ప్రజలు, మీడియా తదితరులందరికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీట్లు ఏర్పాటుతో పాటు టెంట్లు తాగునీరు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వర్షం వచ్చిన ఇబ్బంది కలగకుండా ఉండేలా రెయిన్ ప్రూఫ్ టెంట్లు వేయాలని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమాలను ఆయన వివరిస్తూ ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి జాతీయ



# కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు

వివరాలు 9లో..

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ప్రతిపాదనలకే పరిమితమైన కొత్త మండలాలు
- కొత్త గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడ్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది. ప్రజలకు పరిపాలన సౌలభ్యం అందుబాటులో ఉన్నప్పుడు సమస్యలను పరిష్కరించుకోవచ్చు. రోజురోజుకు ప్రజల ముందుకే పాలన వస్తుంది. అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఒకప్పుడు నియోజకవర్గ స్థాయిలో పరిపాలన అందుబాటులో ఉండేది. ఆ తర్వాత మండలాలు ఏర్పడడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది. ప్రతి ఒక్కరూ మండల కేంద్రానికి వచ్చి తమ సమస్యలను, పనులను తీర్చుకున్నారు. మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండడంతో పరిపాలన సౌలభ్యం సౌకర్యంగా ఉంది. ఆ తర్వాత ప్రజలకు మరింత

ప్రజలకు మరింత పరిపాలన సౌలభ్యం కలగాలని ఉద్దేశంతో కొత్తగా గ్రామపంచాయతీలకు కూడా ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వము కార్యాచరణను రూపొందించింది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో కొత్తగా 11 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఆమోదిస్తూ 11 గ్రామ పంచాయతీలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 23 మండలాలు ఉన్నాయి. కొత్తగా 11 గ్రామ పంచాయతీల ఏర్పాటుతో 486 గ్రామ పంచా యతీలకు చేరింది. 500 జనాభా పైబడి ఉన్న గ్రామా లను కొత్తగా




# ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఒకరోజు ముందే సంతకాలు

8లో..

- ఇరువురు సిబ్బంది గైర్హాజర్, ఒకరికి సిఎల్
- వైద్యాధికారి నిర్వాకం

*నేరేడుచర్ల ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఒకరోజు ముందుగానే వైద్యాధికారి హాజరైనట్లు సంతకం చేసి మరో ఇరువురు సిబ్బంది గైర్హాజ రైనట్లు మరో కరు సిక్



# కాలనాగులా కాటేస్తున్న కరెంట్ తీగలు

యేండ్ల తరబడి మరమత్తులకు నోచుకోని బ్రేకర్లు

2వ పేజీలో..

- రోడ్డున పడుతున్న బాధిత కుటుంబాలు
- వేలాడుతున్న యమపాశాలు
- ఏ.బీ. స్విచ్‌లు లేకుండానే నేరుగా విద్యుత్ సరఫరా
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్న సిబ్బంది
- సబ్‌స్టేషన్‌లలో పొంచి ఉన్న ప్రమాదాలు
- కనికరం చూపని అధికారులు

*భువనగిరి, ప్రభాతవార్త :*

నిత్యం కాలనాగులా కరెంటు ఎంతోమంది రైతుల నిండు ప్రాణాలను బలి తీసుకుంటుంది. దండెం తీగల్లా వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లు ఏ.బీ స్విచ్‌లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా దశాబ్ధాల తరబడి నుంచి సబ్ స్టేషన్‌లో బ్రేకర్‌ల మరమ్మత్తులకు నోచుకోకపోతుండడంతో మృత్యుగండం నడుమ విద్యుత్ శాఖ సిబ్బందే విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్నా కనికరించే నాధుడే కరువయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నిత్యం ఏదో ఒక చోట విద్యుత్‌షాక్‌కు గురై అటు అన్నదాతల నిండు ప్రాణాలు, ఇటు మూగజీవాల ప్రాణాలు కోల్పోతున్నా శాశ్వత పరిష్కారం మార్గం చూపడానికి ఆ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిత్యం ప్రాణగండం నడుమ సబ్‌స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్‌లు ఎల్‌సీ ఇవ్వాలంటే అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని సాహసం చేయాల్సిన దుస్థితి నెలకొందని పేరు వెల్లడించడానికి నిరాకరించిన పలువురు ఆపరేటర్‌లు ప్రభాతవార్తతో తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో 4,26,171 మంది వినియోగదారులకు నిత్యం విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఈ విద్యుత్ సరపరా నిర్వహణలో భాగంగా 220/132 సబ్‌స్టేషన్ 01,133/33కేవీ సబ్‌స్టేషన్‌లు 06, 33/11కే.వీ సబ్‌స్టేషన్‌లు 95 ఉన్నాయి. వీటి పరిధిలో 6818 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌లు 26470 త్రిఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల గుండా విద్యుత్ సరఫరా నిత్యం జరుగుతుంది. ఇదిలా ఉండగా ... 33/11 కేవీ విద్యుత్

# కాలనాగులా కాటేస్తున్న కరెంటు తీగలు

**మొదటి పేజీ తరువాయి :**

33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 4 గ్రామాలకు ఒక ఫ్లీడర్ చొప్పున ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా జరుగుతుంది. అకస్మాత్తుగా ఏదో ఒక గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఏకంగా సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం విద్యుత్ సరఫరా చేసే ఫ్లీడర్‌లో లైన్ బ్రేకర్‌లు లేకపోవడమే. కాగా .. వ్యవసాయ రైతాంగానికి విద్యుత్ సరఫరా చేసే అనేక ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఏ.బీ స్విచ్‌లు లేక నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో వ్యవసాయ పంపుసెట్‌ల వద్ద ఎటువంటి అంతరాయం నెలకొన్న సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకోవాల్సిందే. ఎల్‌సీ ఇవ్వడానికి విద్యుత్ అధికారులు నిరాకరిస్తే గత్యంతరం లేక అన్నదాతలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పంపుసెట్‌ల వద్ద నెలకొన్న విద్యుత్ మరమ్మత్తులను చేసుకోవాల్సిన దుస్థితి అనేక గ్రామాల్లో నెలకొంది. కొన్ని సందర్భంలో విద్యుత్ షాక్‌సర్క్యూట్‌కు గురై అనేక మంది రైతుల నిండు ప్రాణాలు బలైన సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, జిల్లా






ఉన్నతాధికారులకు పలువురు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి తోడు విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి గ్రామాలకు విద్యుత్ సరఫరా లైన్‌లలో లైన్ బ్రేకర్‌లు లేకపోవడం ఒక సమస్య అయితే 33/11కే.వీ.లోనే బ్రేకర్‌లు ఫెయిల్ అయ్యి యేండ్లు గడిచిపోతున్నా మరమ్మత్తులు నోచుకోకపోతుండడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా సబ్‌స్టేషన్‌లలో విధిని నిర్వహించే ఆపరేటర్‌లు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం విద్యుత్ ప్రమాదాల నివారణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అధికారుల అలసత్వంతో నిత్యం ప్రాణగండంగా మారిన లూజ్‌లైన్‌లను మరమ్మత్తులు చేయకపోవడమే కాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఏ.బీ స్విచ్‌లు ఏర్పాటు చేయలేకపోతున్నారు. సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ శాఖ సిబ్బందికే నిత్యం ప్రాణగండాల నడుమ









విధులు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలిసి కూడా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు సబ్‌స్టేషన్‌లలో తుప్పుపట్టి అతుకుల బొంతగా మారిన బ్రేకర్‌లకు మరమ్మత్తులు చేయడానికి చేతులు రావడం లేదని పేరు వెల్లడించడానికి నిరాకరించిన క్షేత్రస్థాయిలోని ఒక అధికారి కన్నీటి పర్యంతాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నారన్న చందంగా కాకుండా ప్రమాదం అంచున ఉన్న సబ్ స్టేషన్‌లలో యుద్ధ ప్రాతిపదికన మీద బ్రేకర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ఏ.బీ స్విచ్‌లు లేని ట్రాన్స్‌ఫార్మర్‌ల మధ్య ఏ.బీ స్విచ్‌లు అమర్చి లూస్ లైన్‌లను మరమ్మత్తులు చేసి విద్యుత్ షాక్‌తో బలవుతున్న నిండు ప్రాణాలను కాపాడడానికి ప్రత్యామ్నాయ చర్యలు ఏ మేరకు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

పతకావిష్కరణ చేస్తారని పోలీసు గౌరవ వందనం స్వీకరణ, జిల్లా ప్రజలను ఉద్దేశించి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సాధించిన ప్రగతిపై ముఖ్య అతిథి ప్రసంగం, శకటాల ప్రదర్శన, పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ, ఆయా పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ స్టాల్స్ సందర్శన ఉంటాయని ఈ కార్యక్రమాలన్ని నిర్దేశించిన సమయం ప్రకారం పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసు కోవాలని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులకు గ్రౌండ్‌లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్టేజిని పూలతో అలంకరించాలని అన్నారు. వేడుకలకు హాజరయ్యే ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు, అధికారులు, మీడియా ప్రతినిధులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. గ్రౌండ్‌లో తాగునీటితో పాటు పరిశుభ్రత చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యే వరకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్‌కుమార్, ఆర్‌డిఓ రవి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, డిపిఆర్‌ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ప్రతినిధులు సయ్యద్ ముసాబ్ అహ్మద్, డిఎస్‌పి శివశంకర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాధం ఆకుపై 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*




పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు శ్రీను బాదం ఆకుపై రాష్ట్రంలోని 33 జిల్లాల చిత్రపటంపై 78వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఎగరేసిన చిత్రపటాన్ని చక్కగా డ్రాయింగ్ చేశారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గంధ్ర శ్రీకాంత్ డ్రాయింగ్ వేసిన ఉపాధ్యాయునికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తున్నాం

**సీజనల్ వ్యాధుల కారణంగా వచ్చే జ్వరం, డెంగ్యూ తదితర వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తున్నామని వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో మాట్లాడిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం-పచ్చదనంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమీక్ష సందర్భంగా జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ సిఎస్‌కు తెలియజేస్తూ జిల్లాలో గత నెల ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగిందని తిరిగి ఈ నెల 16 నుండి మరోసారి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నల్గొండతో పాటు దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి జ్వరం కేసులు వస్తున్నాయని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి శాంపుల్స్ కలెక్షన్‌తో పాటు టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలో 214 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని బుధవారం తాను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని బుధవారం ఆసుపత్రిలో మొత్తం 604 ఓపి కేసులకు గాను 90 ఫీవర్ కేసులు వచ్చినట్లు గుర్తించడం జరిగిందని వెల్లడించారు. నల్గొండ మున్సిపాలిటీతో పాటు తిప్పర్తి, కనగల్, దామరచర్ల నుండి కేసులు వస్తున్నాయని ముఖ్యంగా దామరచర్ల ప్రాంతంలో జ్వర కేసుల నియంత్రణకు గతంలో ఒకసారి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఇప్పుడు సైతం మరోసారి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని శాఖలను కలుపుకొని జ్వర నియంత్రణకు కృషి చేస్తామని ఆయన వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజల్లో ఈ వ్యాధులపై అవగాహన



తీసుకురావాలని వ్యాధులకు గురైన వారికి తక్షణ చికిత్స అందించాలని దోమల నివారణ చర్యలను చేపట్టాలని ముఖ్యంగా వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే అంశంపై ఎక్కువ దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా సీనియర్ అధికారులు సందర్శించాలని జ్వరాలపై విద్యార్థులను, యజమాన్యాలను అప్రమత్తం చేయాలని ఎక్కడైనా అనుమానిత కేసులు ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని ఆదేశించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు దోమ తెరలు దోమల నివారణ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశంపై జిల్లా కలెక్టర్లు కూలంకషంగా సమీక్షించాలని అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు ఇచ్చే భోజనం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, జ్వర కేసులకు సంబంధించి ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులతో సమీక్షలు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన సేవలందించే విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రులను కోరాలని అన్నారు. రానున్న వారం రోజుల పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతేకాక ఎప్పటికప్పుడు ఈ రెండు అంశాలపై నివేదికను పంపించాలని ప్రజల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించినప్పుడే ఇది సాధ్యమవుతుందని ఆమె అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కింద మిగిలిపోయిన మొక్కలు నాటే లక్ష్యాన్ని తక్షణమే పూర్తి చేయాలని వీధి కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు స్టెరిలైజేషన్‌పై దృష్టి సారించాలని స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయాలని పిచ్చి మొక్కలను తొలగించాలని ఎవరు దోమల బారిన పడకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం కింద మిగిలిపోయిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డిఎఫ్ఓ రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పొట్ల శ్రీనివాస్, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, డిపిఓ మురళి, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



# గుర్రపుడెక్కను తొలగించి రైతులకు సాగునీరు అందించాలి

*బీబీనగర్, ఆగస్టు 14 ప్రభాతవార్త*

బునాదిగాని కాలువ పరిధిలోని మెదుగుంపల్లి దగ్గర ఉన్న చెక్ డ్యామ్‌కు అక్రమంగా పెట్టిన గండిని పూడ్చి, కాలువలో ఉన్న గుర్రపు డెక్క ఆకును తొలగించి కాలువ పూడిక తీసి కాలువ ద్వారా నమాత్‌పల్లి, నందనం, ఎర్రంబల్లి చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం రైతు కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం నమాత్‌పల్లి, అనాజిపురం గ్రామశాఖల ఆధ్వర్యంలో బునాదిగాని కాలువను మొగ్దుంపల్లి కత్వ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు కాలువను సాధించడానికి అనేక మంది రైతులు సిపిఎం నాయకత్వంలో పోరాడి సాధించుకున్న కాలువను నేడు పాలకులు కాలువ మరమ్మత్తులు చేయించకపోవడం సరికాదన్నారు. కాలువ పూర్తిగా పూడిపోయిందని, దీంతో నీరు సరిగ్గా పారడం లేదన్నారు. వెంటనే కాలువలో పూడిక తీసి అడ్డుగా ఉన్న చెత్తా, గుర్రపు డెక్క ఆకులను



తొలగించి నీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, నమాత్‌పల్లి కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, సురుపంగి ప్రకాష్, తోటకూరి మల్లేశం, అయితేరాజు కిష్టయ్య, బీమనపల్లి ముత్యం, ప్రకాష్ తదితరులున్నారు.

## సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*

అంగవైకల్యం కలిగిన వ్యక్తులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఆధ్వర్యంలో కర్నాటి స్వప్న అనిల్‌ల కుమారుడు ఐషాన్ రాజా సహకారంతో (గౌరీశ ఫౌండేషన్ హైదరాబాద్) వారు 50 మందికి రూ.2 వేల విలువచేసే నిత్యవసర సరుకులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అదే విధంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయం నుంచి తంగడపల్లి



క్రాస్ రోడ్డు వరకు వీల్ చైర్స్‌తో వికలాంగులు జాతీయ జెండాను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిలివేరు శ్రీనివాస్, ఎర్ర వీరయ్య, బర్రె శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 14:*



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. బుదవారం అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సంఘం అనుముల మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్ అధ్యక్షతన సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హర్రాజు మామూలాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం కొరకె నామాలాంటి చట్టాలను రద్దు చేయించడం, ఎక్స్‌షియా, చెట్ల పెంపకానికి భూమి కార్పోరేషన్ని సమర్థవరంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్యగౌడ్, వడ్డగోని వెంకన్నగౌడ్, కాట్నం సైదులుగౌడ్, కాట్నం నవీన్‌గౌడ్, చెదురుబెల్లి రామలింగం, కాకునూరి సైదయ్య, శివ, నర్సింహా, గోవిందు, సాయికుమార్, సైదయ్య, వెంకటయ్య, రామయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిబావిలో దివీస్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని తహశీల్దార్ హరిక్రిష్ణ అన్నారు. మండలంలోని రెడ్డిబావిలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ.9.73 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ తోడ్పాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మీ, స్వామి ప్రసాద్, వి.వంశీకృష్ణ, జి.వెంకటేశ్వర్లు, దివీస్ అధికారులు బి.గోపి తదితరులున్నారు.

## నిత్యవసర సరుకుల అందజేత

*బీబీనగర్, ఆగస్టు 14 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన సిల్వేరు చంద్రమ్మ ఇటీవల మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోతోళ్ల శ్యామ్‌గౌడ్ సహకారంతో సమకూర్చిన 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను స్థానిక నాయకులు ఆ కుటుంబానికి బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రక్షని కృష్ణ, అంబటి చంద్రయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మేకల కుమార్, నాయకులు మల్లేశం, కిషన్, ఆంజనేయులు, సంజీవ, మధు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### ఆత్మహత్యకు పాల్పడి ,చికిత్స పొందుతూ జిపి కార్మికుడు మృతి

*పెన్‌పహాడ్,14ఆగష్టు,ప్రభాతవార్త:*

ఆత్మహత్యకు పాల్పడిన గ్రామ పంచాయతీ కార్మికుడు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో చోటు చేసుకుంది.బుధవారం ఎస్‌ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు నెమ్మాది వెంకన్న(50) గత 6 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపం చెంది ఈ నెల 7న క్రిమిసంహారక మందు సేవించి అదే డబ్బాను పట్టుకుని తన ఇంటికి వచ్చి స్పృహ కోల్పోయాడు.అతని పరిస్థితి గమనించి కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు.చికితన పొందుతూ మంగళవారం రాత్రి ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిపారు.పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.మృతునికి భార్య ,కుమార్తె,ఇరువురు కుమారులు ఉన్నారు.మృతుని కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

#### అధికారుల సంతాపం:



మండలంలోని ధర్మపురం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన జిపి కార్మికుడు నెమ్మాది వెంకన్న మృతి పట్ల ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఎపివో సంజీవయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.అనంతరం ప్రభుత్వ లాంఛనాల ప్రకారం దహన సంస్కారాల నిమిత్తం 10వేల రూపాయలను అందించినట్లు తెలిపారు.సంతాపం తెలిపినవారిలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు ధనియాకుల శ్రీనివాస్,జిపి కార్మికుల సంఘం మండల అధ్యక్షులు రణపంగ వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు,తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ రామచంద్రం మృతి

*చిట్యాలరూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచి, సిపిఎం సీనియర్ నాయకుడు రాచమల్ల రామచంద్రం (85) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన వట్టిమర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఇరవై ఏడేళ్ళపాటు ఏకదాటిగా పనిచేశాడు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డితో కలిసి ఆయన అనేక ఉద్యమాలలో జీతగాళ్ళ సంఘంలో కీలక పాత్రను పోషించాడు. సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడుగా పనిచేశాడు. మృతుడికి భార్య మీనమ్మతో పాటు ఇద్దరు కూతుళ్ళు, కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ రామచంద్రం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. గురువారం వట్టిమర్తి గ్రామంలో రామచంద్రం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

## ఏరియా సేఫ్టీ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరణ

**రామగిరి-ప్రభాతవార్త** ఆర్జీ-3, ఏరియా సేఫ్టీ అధికారిగా నియ మితులైన జె.రాజశేఖర్ బుధవారం ఆర్ జి-3 ఏరియా జీఎం ఎన్ సుధాకర్ రావుకు రిపోర్ట్ చేసి బాధ్యతలు స్వీకరించారు.వారు ఇంతకు ముందు భూపాలపల్లి ఏరియా లోని కెటికె-1 గ్రూప్ ఏజ గా పని చేసి ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ అధికారిగా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా వర్క్‌బుక్స్ పంపిణీ

నడిగూడెం,ఆగష్టు14, ప్రభాతవార్త :



సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికి ఫార్మెటివ్ అసైన్మెంట్ రికార్డు వర్క్‌బుక్స్‌ను ఉచితంగా బుధవారం అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ బందారు కవితా అమ రేందర్ రెడ్డి పుస్తకాలను విద్యార్థులకు అందించి మాట్లాడారు. ప్రపంచాన్ని విలువలతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ దంలోభాగంగా విద్య ప్రధాన ఆయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయా లని అన్నారు. తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్ టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం,ఆగష్టు14, ప్రభాతవార్త :




తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో బుధవారం ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతికుమార్ మాట్లా డుతూ ... తెలంగాణ రాష్ట్రంలో మోడల్‌స్కూల్స్ ఉపాధ్యాయులు మిన హాయిస్తే అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టారని అన్నారు. 11 యేండ్లుగా బదిలీలు చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం శ్రద్ధ వహించి బదిలీలు పూర్తి గావించాలని అన్నారు. 0,10 పద్ధతి ద్వారా వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరీఫ్, ఉపాధ్యాయులు సుభాషిని, వీరబాబు, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లింగరాజు, లింగయ్య, సంపత్‌కుమార్, జ్యోతి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

ఆలేరు ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని అవసరమైన చోట జ్వర సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్య అధి,కారులను ఆదేశించారు. బుధ వారం ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పేషెం ట్‌లకు అందుతున్న వైద్య సేవలను పరి శీలించారు. జ్వరంతో చికిత్స పొందుతున్న వారి వివ రాలను, పరీక్షలను సంబంధించిన కిట్స్, ర్యాపిడ్ టెస్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు కావలసిన మందులు ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. జ్వరానికి సంబంధించి ఏ ప్రాంతం నుండి ఎక్కువ కేసులు వస్తున్నాయి అనేది గమనించి ఆ ప్రాంతంలో ఆశా, వైద్య సిబ్బందితో ఇంటింటి జ్వర సర్వే చేయాలని, నివారణ జాగ్రత్తలు తీసు కోవాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ రహీమ్, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం,ఆగష్టు14, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసేందుకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు.అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేశారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 14 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న బండ్రు శోభారాణి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల దేవదాస్ మృతి చెందగా బుధవారం సాయంత్రం మృతదేహానికి తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కుర్రారం అంగన్వాడీ సెంటర్‌లో ఆటల పోటీలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలు వారి తల్లులు ఆటల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుగు పందెం, మ్యూజికల్ చైర్, కప్పగంతులు లాంటి ఆటలను అంగన్వాడీ కేంద్రం టీచర్ స్వప్న నిర్వహించారు. పండుగ వాతావరణంలో పోటీలు జరిగాయి.

## కోదాడ వార్త



## సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

కోదాడ ప్రభాతవార్త:



ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని సర్వేజనా ఫౌండేషన్ చైర్ పర్సన్ బందారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో కళాశాల విద్యార్థులతో కలిసి సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆమె ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రావు, జనార్ధన్, ఎంఎల్ ఎన్ రెడ్డి, రాధిక, అచ్యుత్ రావు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ నందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, సుంకర అభిదర్ నాయుడు, కర్ల సుందర్, బాబు, మాదాల ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగి కల్వర్టు రాకపోకలకు ఇబ్బంది

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని గురునాథపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు కుంగి కూలిపోవడంతో గ్రామానికి రాకపోకలు ఇబ్బంది కలుగుతుంది. స్థానిక శాసనసభ్యులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుపై మరమత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు.



# గ్రామీణ ప్రాంతాలపై అధికారులు దృష్టిపెట్టాలి

- పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి
- ఇంటింటా సర్వే చేపట్టాలి
- రాష్ట్ర సీఎస్ శాంతికుమారి




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామీణ ప్రాంతాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, అలాగే నీటి నిల్వలు లేకుండా జ్వరాలు రాకుండా గట్టి నియంత్రణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జ్వరాలు, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాలపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ చికెన్‌గున్యా, డెంగ్యూ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్‌ను నిరంతరం సందర్శించాలని, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, నాణ్యమైన భోజనం అందుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షించాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనంపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం చేపట్టి చెత్తాచెదారం తొలగించాలని, ముళ్లకంప మొక్కలు తొలగించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. మురుగు కాల్వల్లో ఆయిల్‌బాల్స్ వేయించాలని, డ్రైనేజీలను శుభ్రపరచాలన్నారు. ఫాగింగ్ చేపట్టాలని, దోమ లార్వాను నియంత్రించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరాజుపల్లి పాఠశాలలో విద్యార్థులకు టీషర్ట్స్ అందచేత

దేవరుప్పుల, ఆగస్టు 14 ప్రభాతవార్త :



విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని లయన్స్‌క్లబ్ జోన్‌చైర్మన్ భాష్యం రఘు అన్నారు. బుధవారం మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరాజుపల్లి వాస్తవ్యులు దాస నర్సయ్య, ఉపేందర్ ల సౌజన్యంలో వారి మాతృమూర్తి దాస సూర్యకళ జ్ఞాపకార్థం లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీషర్ట్స్‌ను అందచేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భాష్యం రఘు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినప్పుడే ఉన్నతస్థాయికి ఎదగాలంటే శారీరక, మానసిక సామాజిక అంశాలు భాగున్నప్పుడే సాధ్యమని ఆ దిశగా ఆలోచించి దాస నర్సయ్య, ఉపేందర్‌లు విద్యార్థులకు టీషర్ట్స్ అందచేయడం అభినంద నీయం అన్నారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ అల్లాడి ప్రభాకర్, కార్యదర్శి శ్యామ్ సుందర్, కోశాధికారి సురేష్, ఉపాధ్యాయురాలు మాధవి, నాగమణి, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు, దాతల కుటుంబీకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల విధుల బహిష్కరణ

-రెన్యువల్ చేయాలని కోరుతూ వినతిపత్రం

జనగామ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :



రాష్ట్రప్రభుత్వం వెంటనే రెన్యువల్ చేయాలని కోరుతూ గెస్ట్‌లెక్చరర్లు బుధవారం విధులను బహిష్కరించారు. తెలంగాణ జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు కోడగేల యాదయ్య ఆధ్వర్యంలో బుధవారం గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం జూలై 31వరకే రెన్యువల్ ఇచ్చారు కానీ తిరిగి ఆగస్టు 1నుంచి ఈరోజు వరకు రెన్యువల్ చేయాలని ఆర్డర్‌కాపీ రానందున విధులను బహిష్కరిస్తున్నట్లు యాదయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మొత్తం 42మంది గెస్ట్ లెక్చరర్లు విధులు నిర్వహిస్తున్నారని, వీరికి ప్రతీ పీరియడ్‌కు రూ.390 చెల్లిస్తారని, ప్రతినెల ఎన్ని పీరియడ్లు చెప్పినా కేవలం 72పీరియడ్స్‌కు మాత్రమే నెలకు రూ.28,080 జీతం చెల్లిస్తున్నారన్నారు. ఆ జీతాలు కూడా మూడు నాలుగు నెలలకొకసారి చెల్లిస్తున్నట్లు తెలిపారు. విధుల బహిష్కరణ అనంతరం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో డీఐఈవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. జనగామ జిల్లాలోని జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ

పాలకుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త :




పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ బీజేవైఎం మండల అధ్యక్షులు గోనె అమరేందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు దాడిగే రవి, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉల్లెంగుల రాజు, కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్‌రెడ్డి, కాసాని సత్తయ్య, కడుదుల నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, ఈర్లరాజు, కమ్మగాని నాగేష్, కార్యదర్శులు పిట్టల సైదులు, గుగ్గిళ్ల సురేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాణాప్రతాప్, బీజేవైఎం ఉపాధ్యక్షులు నటరాజ్, రాజేష్, పూజారి మహేష్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు లకావత్ రవి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మామిండ్ల వెంకన్న, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు పెంతల మహేందర్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

పాలకుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త :



సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఆ రోజును ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్న డిమాండ్‌చేశారు. ఈనెల 18న జరగబోయే బహుజన నాయకుడు సర్దార్ సర్వాయిపాపన్న 374వ జయంతి సందర్భంగా అన్ని గ్రామాలలో పాపన్న జయంతిని ఘనంగా జరుపుకోవాలని, ప్రభుత్వం అధికారికంగా జరుపాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రతీ గౌడ కులస్తులు, బహుజన నాయకులు అందరు కలిసి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సేఫ్టీ మోకులు, ప్రతీ గ్రామంలో తాటిచెట్టు ఎక్కే ప్రతీ గౌడ్‌కు ప్రతీ ఒక్కరికి సేఫ్టీ మోకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా తాటిచెట్టుపై నుంచి పడి మరణించిన వారికి వెంటనే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీసీ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీచేసిన తహసీల్దార్

దేవరుప్పుల, ఆగస్టు 14 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలోని దేవరుప్పుల, చిన్నమడూరు బీసీ వెల్ఫేర్ హాస్టళ్లను తహసీల్దార్ హుస్సేన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా హాస్టల్ పరిసరాలు, భోజన వసతులు పరిశీలించారు. మెనూప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ హాస్టల్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, వీఆర్ఏ శివ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు నివాళులు

జనగామ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :



జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికిచెందిన జనగామ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం సిద్దిరాములు మరణించగా విషయం తెలుసుకున్న జనగామ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గనిపాక మహేందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్‌రెడ్డి సిద్దిరాములు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అలాగే మండలంలోని యెర్రగొల్లపహాడ్ గ్రామంలో పుట్టపాక మహేందర్ ఆకస్మికంగా మరణించగా ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చిర్ర సత్యనారాయణరెడ్డి, కొన్నె మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముక్కెర యాదగిరి, మాజీ ఎంపీటీసీలు దూడల సిద్దయ్య, సలేంద్రి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి కట్టకృష్ణ, కామునిశ్రీనివాస్, మాజీసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, బైరగోని చంద్రం, పీఏసీఎస్ డైరెక్టర్ జినుకల రాజు, తాండ్ర కమలాకర్, గుజ్జుల మధు, కిసాన్‌సెల్ జనగామ మండల అధ్యక్షులు తోటపల్లి రాజిరెడ్డి, లింగాల రాజేందర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, బాల్నె నరేష్‌గౌడ్, యాసారపు పర్శరాములు, గుండేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో హాస్టళ్లను తనిఖీచేసిన ఎంపీడీఓ

పాలకుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠ శాలలో ఎంపీడీవో రాములు బుధవా రం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీవో రాములు బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన యంపిడిఓ శ్రీనివాస్‌రావు

*కేతేపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యంపిడివో బి. శ్రీనివాస్‌రావు సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని సమస్యలు, తదితర విషయాల గురించి మండలవైద్యాధికారి అర్చనను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వెళ్ళేదారి సరిగా లేదని భవనం సరిపోవటం లేదని ఆయన తెలుసుకొని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాలని వారు తెలిపారు.

## పత్రికలలో మేటి వార్త దిన పత్రిక

### ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి



**కేతేపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త: తెలుగు** జాతీయ పత్రికలలో వార్త దిన పత్రిక మేటి అని ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి అన్నారు. వార్త పత్రిక 28వ వార్షికోత్సవ సంచికను మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కథనాలు ప్రచురించి ప్రజల ఆధరాబిమానాలు సంపాదించిన వార్త తెలుగు జాతీయ దినపత్రికను వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చెర్చాలీ

*వలిగొండ ప్రభాతవార్త:*



2018లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే రజకులను ఎస్సీ జాబితాలో చెర్చుతామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రజక సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, లేని ఎడల రాబోయో స్థానిక సంస్తల ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకకు తగిన బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్, మహిళా అధ్యక్షురాలు ఎలిమినేటి వెంకటేశం, వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి కేతూరి రావి, అక్కెనపల్లి గణేష్, మచ్చగిరి, ఎలిమినేటి యాదగిరి, బొల్లారం జాంగీర్, మరిపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి సాయిలు, ఆమనగంటి దేవరాజు, అంబటి ఆంజనేయులు, గోలనుకొండ బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలల ఉపాద్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలి

*మర్రిగూడ,14ఆగష్టు,ప్రభాతవార్త:*



11 సంవత్సరాలుగా బదిలీకాకుండా విధులు నిర్వహిస్తున్న ఆదర్శ పాఠశాలల ఉపాద్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలని కోరుతూ మర్రిగూడ మండల ఆదర్శ పాఠశాలలో బుధవారం మద్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఉపాద్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, 2వ ఫేజ్‌లో నియామకైన ఉపాద్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్, తెలంగాణ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. శివస్వరూప రాణి, ఉపాద్యాయులు అభిలాష్, ఆంజనేయులు, విజయలక్ష్మి, సతీష్‌రాజ్, ప్రియదర్శిని, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, శ్రీను, మీనా కుమారి, విజయకుమార్, నస్రీన్‌లు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా యాత్ర

*మునుగోడు,14ఆగష్టు,ప్రభాతవార్త:*





మునుగోడు మండలంలో తిరంగా యాత్రలో భాగంగా బుధవారం జనగణ గీతాలాపన కార్యక్రమం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, కార్యక్రమ ఇన్చార్జ్ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ ఆధ్వర్యం లో జరుగగా, కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ దేశరక్షణ కొరకు మేము సైతం అంటూ జనగణ గీలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దూడల భిక్షంగౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్‌గౌడ్, నకరేకంటి లింగస్వామి, అక్కెనపల్లి సతీష్, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మండలపార్టీ ఉపాధ్యక్షులు వీరమల్ల సేరేష్, కర్నాటి లింగయ్య, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏర్పుల క్రాంతికుమార్, మేక మాధవరెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రమేష్, మల్లేష్, నరేష్, శ్రీను, శ్రీరంగం, ఉన్నారు.

## మాజీ సర్పంచ్ బాల లింగయ్యకి నివాళులర్పించిన ప్రభుత్వ విఫ్ బీర్ల

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వంపు బాలలింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాల లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## పూర్వ విద్యార్థుల చేయూత

*చండూరు,14ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు ప్రారంభించిన మన బడి, మన చేయూత అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. చండూరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ జిలత్లా నాయకులు తేలుకుంట్ల చంద్రశేఖర్ 50వేలు విలువచేసే సౌండ్ సిస్టంను అందజేశారు. అదేవిదంగా పూర్వ ఉపాద్యాయుడైన పాల్వాయి నరసింహారెడ్డి 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. పాల్వాయి నరసింహారెడ్డి కుమార్తె పద్మజారెడ్డి విద్యార్థులకు 400 బాసర సరస్వతి పెన్నులు బహుకరించారు. మహ్మద్ అహ్మద్ పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా తన సొంత జెసిబితో పాఠశాల ఆవరణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం, ఉపాద్యాయుల బృందం దాతలను సత్కరించారు.

## 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*మర్రిగూడ,14ఆగష్టు,ప్రభాతవార్త:*



భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపుమేరకు భారతదేశంలో ప్రతి గ్రామంలో ప్రతి బూత్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాని మర్రిగూడ మండల బిజెపి అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ కోరారు. హర్ ఘర్ తిరంగా యాత్ర మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛంధంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని అన్నారు. మండల కేంద్రంలో తిరంగా యాత్ర బస్టాండ్ నుండి వట్టిపల్లి చౌరస్తావరకు యాత్ర నిర్వహించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి రాజుగౌడ్, మండల ఉపాధ్యక్షులు చాపల వెంకటేష్, గిరిజన మోర్చా అంబోతు భాస్కర్ నాయక్, మండల కార్యదర్శి గ్యార రామలింగం, కుక్క వెంకటేష్, మండల దళిత మోర్చా అధ్యక్షులు చెల్లం శంకర్, కార్యదర్శి శోభన్‌బాబు, యువకులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటంబానికి కాంగ్రేస్ నాయకుల పరామర్శ

**రామగిరి-ప్రభాతవార్త** మండలంలోని నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం వారి కుటంబాన్ని పరా మర్శించిన మంథని బ్లాక్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్. ఈ సందర్భం గా మల్లక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట నాయకులు రామూర్తి, అన్వర్, ఎరుకల ఓదెలు, చాంద్ పాషా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నార్కట్‌పల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త)

ఇటీవలి కురుస్తున్న వరుస వర్షాలతో గ్రామాలన్నీ చిత్తడిగా మారాయని దీంతో దోమలు విర్పుంభించి ప్రజలు అంటువ్యాధులు మరియుఊ జ్వరాల బారిన పడుతున్నారు కావున వ్యాధుల పట్ల మండ లప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మండల ప్రజలను కోరారు.బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, వరుస వర్షాలతో గ్రామాలలో వీధులు మురికి కాలువలు చిత్తడిగా మారి విష జ్వారాలు వ్యాపిస్తున్నాయని, తద్వారా అనేక మంది అనారోగ్యం పాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వారాల ముప్పునుండి సరైన వైద్య సదుపాయాలు పొందలేక అప్పుల పాలవుతున్నారని అన్నారు.ప్రతి గ్రామంలో సీ.నల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలనను చైతన్యం చేస్తూ మెడికల క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విషజ్వారాల వ్యాప్తి దృష్ట్యా అధికారులు గ్రామాలలో పారిశుద్ద్యంపై ప్రత్యేక చొరవ తీసుకుని




దోమలనివారణకు కృషి చేయాలని కోరారు.అదే విధంగా వ్యవసాయ పనులు మొదలైన సందర్భంగా ఆ పనుల్లో తలమునకలై ఉన్న రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పురుగుమందులను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం మండ లకమిటి సభ్యులు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న, దండు రవి, అర్ధం శ్రీను, దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## మాజి ఎంపిటిసికి మాతృవియోగం

నార్కట్‌పల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త)



మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన తాజా మాజి ఎంపిటిసి చిరుమర్తి యాదయ్యకు మాతృవియోగం కలిగింది.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆయనను పరామర్శించి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట మాజి జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజి గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజి ఎంపిటిసి ముత్తయ్య, మాజి సర్పంచ్‌లు కొత్త నర్సింహ్మా, మల్ల బాలకృష్ణ, అశోక్ రెడ్డి, బ్రహ్మణపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం పట్ల ప్రజల్లో అవగాహన ఎంతో అవసరం

నార్కట్‌పల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త)




సరేంద్రియానాం నయనం ప్రధానం, అన్ని దానాలలో కన్నా అవయవ దానం, ముఖ్యంగా నేత్రదానం మరింత గొప్పది అని ఎల్వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ హైదరాబాదుకు చెందిన టి.కృష్ణారెడ్డి , మహత్మాగాంధి విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥పసుపుల మద్దిలేటిలు విద్యార్థులకు వివరించారు.బుధవారం విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల మరియు ఎంజెఎఫ్ లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.శరీరంలో ఏ అవయవ లోపం ఉన్నా ఎలాగోలా బ్రతుకులు కొనసాగుతున్నా కంటి చూపు లేకపోవడంతో ఒక్క అడుగుకూడా ఇతరుల సహాయం లేకుండా వేయలేని స్థితి నెలకొంటుందని, నేత్రదానం వల్ల వారు తమ కంటితో ప్రపంచాన్ని చూడగలుగుతారని, తమ జీవితాలను వెలుగులతో నింపుకోగలుతారు కాబట్టి విశ్వవిద్యాలయాలు సమాజంలో నేత్రదానం పట్ల అవగాహనను ప్రజల్లో కల్పించి వారిని చైతన్య పరచాలని అన్నారు. త్వరలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని డా॥మద్దిలేటి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట రమణారెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా॥హరికాంత్ , సెక్రటరి పిచ్చయ్య, ట్రెజరీ శేఖర్ రెడ్డి, అశోక్ చంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శేఖర్, వీరస్వామి, శ్రీనివాస్, ఆనంద్ హరి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త)



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన మామిడి శంకర్ రెడ్డి, కొమ్మనబోయిన నరసింహలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తాజా మాజి సర్పంచ్ కొమ్మబోయిన మల్లేష్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యఓఉడు జీడిమడ్ల చలపతి రెడ్డి, నాయకులు మామిడి సుదాకర్ రెడ్డిదాసరి శివరాజు, కొమురెల్లి సత్తిరెడ్డి, మేక నర్సిరెడ్డి, తిరుగుడు మహాలింగం, మేక సత్తిరెడ్డి, నారాయణ రెడ్డి, జెరిపోతుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**చిట్యాలరూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి ప్రతి ఒక్కరు కృషి చేకెయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగణ ప్రచార పోస్టర్లను నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన బుధవారం విడుదల చేసి మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నిర్మూలన ఉద్యమంలో పాల్గొనాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలది కీలకపాత్ర అన్నారు. యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఉండేందుకుగాను తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మాజీ గాదె వినోద్ రెడ్డి, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరు



శ్రీనివాస్, డాక్టర్ తోట నర్సింహచారి, విపంచి ఫౌండేషన్ కోఆర్డినేటర్ బూరుగు గోపికృష్ణ, కూరెళ్ళ నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


## స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు ఆదర్శనీయం

**నార్కట్‌పల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక త్యాగాలను బలిదానాలను చేసిన అమర వీరుల జీవిత చరిత్రలు నేటి యువతకు ఆదర్శనీయమని, వాటిని తెలుసుకుని ఆచరణకు కృషి చేయాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి , కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమణారెడ్డిలు విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన ఘర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప తనాన్ని , కృషిని కొనియాడారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శేఖర్, వీరస్వామి, ఆనంద్, శ్రీనివాస్, హరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట ఉపాధ్యక్షులు బోడ సునీల్

నకిరేకల్ 14 (ప్రభాతవార్త)



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని 1994న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి సమాజంలో అనేక వర్గాల కోసం అండగా ఉండి ఎన్నో ఫలితాలను అందించిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని 30 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు ఉన్న ప్రభుత్వాలు వివిధ రూపాల్లో కుట్రలు చేసిన ఉద్యమాన్ని ఉద్యమకారులను ముందుకు నడిపించి ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇవ్వడం జరిగింది. ఢిల్లీ కోట మీద జయకేతనం ఎగుర వేసి విజయాన్ని మాదిగ మరియు ఉపకులాలకు అందించిన మందకృష్ణ మాదిగను హైదరాబాద్ అంబర్‌పేట డిడి కాలనీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నకిరేకల్ 14 (ప్రభాతవార్త)

నకిరేకల్ పట్టణానికి చెందిన పట్టేటి శివరాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన శివ ఐరన్ సిండికేట్ షాపును ప్రారంభించారు. నకిరేకల్ పట్టణానికి చెందిన చంద్రశేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య బేకర్స్ షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏసుపాదం, పొన్నాల రాఘవరెడ్డి, చెవుగోని శ్రీను, కౌన్సిలర్ భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండా నిర్మాణంలో రాజకీయాలు వద్దు

## -మున్సిఫల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌ఖాన్

*మిర్యాలగూడ, అగస్టు 14 ప్రభాతవార్త*

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో గురువారం ప్రదర్శించనున్న 100 ఫీట్ల జాతీయ జెండా రూపకల్పనలో రాజకీయాలు మానుకోవాలని బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్‌ఖాన్ అన్నారు. బుధవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూగత ప్రభుత్వం పట్టణ ప్రజల భాగంగా నాటి పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటిఅర్ దూరదృష్టితో వినూత్నంగా జాతీయ జెండా నిర్మాణంలో భాగంగా ఫాగ్ అండ్ ఫోల్స్ ఏజెన్సీ అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌ల సహకారంతో 2022 మిర్యాలగూడమున్సిపల్ కౌన్సిల్ అమోదం మేరకు రూ.20లక్షల మున్సిపల్ సాధారణ/పట్టణ ప్రగతి నిధుల నుండి జాతీయ జెండా రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన జాతీయ జెండా నిర్మాణం ఇటీవల ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్‌లో రూపొందించారన్నారు. దానిని విస్మరించి కొందరు 100 ఫీట్ల జాతీయ జెండా రూపకల్పన తమ ఘనత అని చెప్పుకోవడం శోచ నీయమని, ఇప్పటి వరకు ఈ కార్య క్రమానికి ప్రోటోకాల్ ప్రకారం మున్సిపల్ కౌన్సిలర్లకు అహ్వా నించలేదన్నారు. దీనిని పట్టణ ప్రజలు గ్రహించి రాజకీయాలకతీతంగా జాతీయ భావంతో జాతీయ జెండా అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.



# మునగాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి

## గంధం సైదులు

*మునగాల ప్రభాతవార్త:*

సీజనల్ డెంగ్యూ జ్వరాలతో ఇబ్బంది పడుతున్న మునగాల గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి గ్రామంలో పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టాలని బుధవారం మునగాల గ్రామ ప్రత్యేక అధికారి, తహసిల్దార్‌తో పాటు, మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునగాల గ్రామంలో ప్రజలు సీజనల్ జ్వరాల బారిన పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రతి ఇంట్లో ఒకరిద్దరి పేషెంట్లు చొప్పున మంచాన ములుగుతున్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామంలో మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చెల్లించి, దోమల నివారణ ముందు స్ప్రే చేయించగలరు. జ్వరాలు బారిన పడిన ప్రజలు వైద్యం కోసం కోదాడ, సూర్యాపేట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో సరించి మునగాలలోని ఎస్సీ కాలనీలో గ్రామపంచాయతీ వద్ద తక్షణమే మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయించి,



రోగులకు టెస్టులు నిర్వహించి మందులు అందజేసి చికిత్స చేయవలసిందిగా కోరడం జరిగింది. స్పందించిన ఆఫీసర్లు క్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం సైదులు, సామాజిక కార్యకర్త, మునగాల గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్లు లిఫ్ట్ శ్రీనివాస్ రెడ్డి, నాగబాబు, బొబ్బిలి శ్రీనివాస్ రెడ్డి, శాకుమూడి అప్పారావు, కొమ్ము ఈద రావు, ఎల్.శ్రీనివాస్, ఎండి.రషీద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ దళితరత్న అవార్డు అందుకున్న డాక్టర్ బుర్రి వెంకన్న

*పెద్దఅడిశర్లపల్లి, ప్రభాతవార్త:*


తెలంగాణ రాష్ట్రంలో కింగ్ డమ్ ఆఫ్ టాలెంట్ రికార్డ్స్ బుక్-2024 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల గ్రామన్నికి చెందిన ఆల్ ఇండియా సమతా సైనికదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్నకు మహనీయులు డాక ్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే లను స్ఫూర్తిగా తీసుకొని ఆ మహనీయుల ఆశ్రయసాధన కోసం భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు ప్రతి పౌరుడికి అందేవిధంగా సామాజిన పోరాటం దిశగా పనిచేస్తున్నందున్నకు కింగ్ డమ్ ఆఫ్ టాలెంట్ రికార్డ్స్ బుక్ వారు డాక్టర్ దళితరత్న అవార్డును అందజేయడం జరిగింది, ఈ స ందర్భంగా డాక్టర్ బుర్రి వెంకన్న మాట్లాడుతూ జాతీయస్థాయిలో గుర్తించి అవార్డు ఇవ్వడం నాకు చాలా సంతోషకరమని అన్నారు, విద్యార్థి దశ నుండి నేటి వరకు అనేక అవార్డులు రివార్డులు అందుకోవడం జరిగిందని అన్నారు, గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించడానికి నాకు ఇంకా బాధ్యత పెరిగిందని పేదలకు ఎల్లవేళలా సేవాలందిస్తానని ఆయన తెలిపారు, నాకు దళిత రత్న జాతీయ అవార్డు ఎంపికకు సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.




# పెంచికల్‌దిన్న ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఒకరోజు ముందే సంతకాలు

మొదటి పేజి తరువాయి :

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఒకరోజు ముందుగానే వైద్యాధికారి హాజరైనట్లు సంతకం చేసి మరో ఇరువురు సిబ్బంది గైర్హాజరైనట్లు మరొకరు సిక్ లీవ్‌లో ఉన్నట్లు అటెండెన్స్ రిజిస్టర్‌లో చూపించిన వింత సంఘటన జరిగింది. పెంచికల్‌దిన్న ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు సీతామహాలక్ష్మి ఆగష్టు 15వ తేదీ హాజరైనట్లు ముందే సంతకం పెట్టి వెళ్లింది. అంతేగాకుండా ఇద్దరు సిబ్బంది నాగేశ్వరరావు, ఉపే ంద్రలు గైర్హాజరైనట్లు మరొకరు మంగమ్మ సిక్ లీవులో ఉన్నట్లు, మరికొంత మంది సిబ్బంది పేర్ల ఎదురుగా పెన్నుతో చిన్న చిన్న





చుక్కలు పెట్టినట్లు బుధవారం అటెండెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేసినట్లు విలేకరులకు సమాచారం తెలియడంతో మధ్యాహ్నం సుమారు 3.15గం.లకు ప్రాదమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించగా వైద్యాధికారి సీతామహాలక్ష్మి ఆస్పత్రిలో లేరు. ఇప్పుడు బయటకు వెళ్లిందని సిబ్బంది తెలిపారు. వైద్య సిబ్బంది 4గం.ల వరకు విధులు నిర్వహించాలి ్స ఉండగా వైద్యాధికారి సమయాని కన్నా ముందే వెళ్లిపోయారు. ఆస్పత్రిలో ఉన్న సిసి కెమెరాలు పని చేయడం లేదు. రిజిస్టర్‌లో మాత్రం సంతకాలు చేసి వెళ్లిపోయింది. రోగులు ఆస్పత్రిలోనే ఉన్నారు. డాక్టర్ లేదని రోగులు తెలిపారు. గతంలో డాక్టర్‌పై పలు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆమెను విచారణ



చేస్తున్నామంటూ కాలయాపన చేశారు. జ్వరాలు వస్తున్నా పేదలకు సరైన వైద్యం అందించలేని పరిస్థితుల్లో ఉంది. వైద్యాధికారిపై చర్య తీసుకొని తక్షణమే మరో వైద్యాధికారిని నియమించాలని గ్రామస్తులు కో రుతున్నారు. జిల్లా వైద్యాధికారి కోటాచలం వివరణ... ఈ విషయమై విలేకరులు ఫోన్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం దృష్టికి తీసుకురాగా తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి.. వైద్యాధికారి 15వ తేది సంతకం కూడా వచ్చినట్లుగా రిజిస్టర్‌లో సంతకం ముందుగానే చేయడంపై విలేకరులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఫోటోలు, వీడియోలు ఉంటే పంపాలని చెప్పడంతో వెంటనే సంబందిత వీడియోలు, ఫోటోలు కలెక్టర్‌కు పంపించడంతో ఆయన తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 14:*



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ ఎండీ మున్వర్ అలీ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని వివిధ షాపులలో, బేకరీ షాపులలో కిరాణ షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న షాపుల్ల తనిఖీలు నిర్వ హించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యాపారెస్థులెవరూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించరాదని, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్లాస్టిక్ కవర్లను నిషేదించినట్లు ఎవరైనా ప్లాస్టిక్ వాడితే జరిమానాలు విధి స్తామని హెచ్చరించారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న దుకాణ దారులకు 13వేల జరిమాన విదించారు. కార్యక్రమంలో అర్‌వో శ్రీధర్‌రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు అఫీసర్లు బిల్ కలెక్టర్లు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే జీవ వైవిధ్యం పెంపొందుతుంది

*మోతె,14ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో పాఠశాల ఆవరణలో, రామాలయం, కాటమరాజు గుడి, పల్లె ప్రకృతి వనంలో మొక్కలను నాటుతూ జీవ వైవిధ్య అభివృద్ధి కొరకు ఐటిసి, గ్రీన్ క్రాస్ సంస్థలు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే మన గ్రామంలోనే మొక్కల పెంపకం చేపడుతున్నామని, దీనిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రీన్ క్రాస్ సంస్థ మండల ఆర్గనైజర్ భూక్య వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు మంజుల, పంచాయతీ కార్యదర్శి రేణుక ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ ఉపాధిహామి పథకం నుండి గ్రామంలో అనేక మొక్కలు నాటుతున్నారని, దీనిమీద అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నాటిన ప్రతి మొక్కను పెంచే విదంగా సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. పచ్చదనం-స్వచ్ఛదనం కార్య క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరుతూ ఐటిసివారు ,గ్రీన్ క్రాస్ సంస్థవారు మొక్కలను అందించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి క్షేత్ర స్థాయి సిబ్బంది మల్లయ్య, అంగన్వాడీ టీచర్ పార్వతి, మాజి సరనపంచ్ గంగులు, గ్రామ పెద్దలు నరసయ్య, లింగమ్మ, తిరుపతయ్య, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు సహకరించండి

**-మిర్యాలగూడ అబ్కారి సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, అగస్టు 14 ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగానల్లగొండ జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ఎక్సైజ్, పోలీస్ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్య క్రమాలకు అందరూ సహకరించాలనిమిర్యాలగూడ అబ్కారి సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఒన్‌టౌన్ సిఐ జి,సుధాకర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్‌శాఖ సిఐమహేశ్వర్‌రెడ్డిల అధ్వర్యంలో స్థానక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో అయన మాట్లాడుతూ 78వ సాతంత్రదినోత్సవం పురస్కరించుకొని ఈనెల 14 నుండి 20 వరకు జిల్లా పాలనాధికారి సి.నారాయణరెడ్డి, జిల్లా పోలీస్ అధికారి శరత్‌చంద్రపవార్‌లఅధ్వర్యంలో నేను గంజాయి వాడను! గంజాయి లేని నల్లగొండ నా లక్ష్యం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,



అందుకు తమశాఖ పూర్తిగా సహకరిస్తుందని, మాదకద్రవ్యాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణాపై అందరూ సంఘటితంగా పోరాడేందుకు సెల్-8712670266 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ని వినియోగించుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపక బృందం వాటిపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ కె.ఫర్వీన్,సిబ్బంది నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు

**మొదటి పేజి తరువాయి :**

గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలోని 23 మండలాల్లో కొత్తగా 11 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో వివిధ పార్టీల నాయకులు దర్శనం వ్యక్తం చేస్తున్నారు. మద్దిరాల మండలంలో గుట్ట కింది తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. గరిడేపల్లి మండలంలో కొండాయి గూడెం గ్రామాన్ని కొత్తగా గ్రామపంచాయతీని ఏర్పాటు చేశారు. మేళ్లచెరువు మండలంలో దుబ్బ తండ, జగ్గు తండా, నడిగూడెం మండలంలో ఎక్లాస్కాన్ పేట తండా, అనంతగిరి మండలంలో అజ్మీర తండా, సూర్యాపేట మండలంలో రూపుల తండా, దుబ్బ తండ, చివేముల మండలంలో గుర్రం తండాలను కొత్తగా గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వము అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలో కూడా పాత వాటితోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఓటర్ల జాబితాలు తెప్పించచి వార్డుల వారీగా విభజన విధి విధానాల రూపకల్పన తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడడంతో పాత గ్రామపంచాయతీలో వార్డుల సంఖ్య తగ్గుతుంది. అందుకు అనుగుణంగా కొత్త గ్రామపంచాయతీలో వార్డుల విభజన, ప్రక్రియ పూర్తి చేయడానికి ఏర్పాట్లు చచేయనున్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీల రిజర్వేషన్‌ల ఖరారు విషయంలో అప్పుడే చర్చలు జరుగుతున్నాయి. ఎక్కువ శాతం గ్రామపంచాయతీలో తండాలు కావడంతో ఎస్టీ రిజర్వేషన్‌లకు అవకాశం కలగనుంది. దీంతో కొత్త గ్రామపంచాయతీలో కూడా రాజకీయ వాతావరణము నెలకొంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటినుంచి పక్కా ప్రణాళికతో పోటీ చేసే వారు ముందుకు సాగుతున్నారు. కొత్త మండలాల ఏర్పాటు ఇప్పట్లో జరిగే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు ప్రభుత్వానికి కొత్త మండలాల ఏర్పాటు విషయమై ప్రతిపాదనలు పంపగా పెండింగ్‌లో ఉన్నాయి. మండల పరిషత్తు ఎన్నికలు జరిగే నాటికి కొత్త మండలాల ఏర్పాటు విషయంలో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండల పరిషత్‌లకు జూలై 4న, జిల్లా పరిషత్‌లకు జూలై 5న పదవీ కాలము ముగిసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక అధికారుల పాలనలో మండల, జిల్లా పరిషత్తులు ఉన్నాయి. ఎన్నికలు జరిగే నాటికి కొత్త మండలాల ఏర్పాటు చేసే అవకాశం ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే..

**రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్‌లో ఉన్న ఒక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర, దేశ వ్యాప్తంగా యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్ అని వాటి బారి నుండి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శాసన మండలి చైర్మెన్ తెలిపారు. ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని అందువలన యువత ముఖ్యంగా విద్యార్థులు చదువుకునే వయసులో ఏ రంగంలో ప్రతిభ చాటవచ్చో గుర్తించి ఆలోచించి అటువైపు ప్రయాణించాలని సూచించారు. జీవితంలో ఏది సాధించాలన్న కృషి, పట్టుదల అవసరమని కష్టపడే ఆలోచన విధానంపై దృష్టి పెట్టాలని మంచివారితో స్నేహం చేయాలని చెడు వ్యసనాలకు ఎవరు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ఏలాంటి మత్తు పదార్థాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. రెండవ బహుళ జోన్ ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అన్ని దుష్పరిణామాలే అని యువత మంచిని కోరుకునే




వైపు వెళ్లాలని సూచించారు. చెడు వ్యసనాల వల్ల చెడు దారి పడతారని అలా చేయవద్దని తల్లిదండ్రులు సైతం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. గంజాయిపై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికి సమాజంలో తల్లిదండ్రులు అందరు సహకరించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. చదువుకునే సమయంలో విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని చదువుపై కాకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. జిల్లాలో గంజాయి వాడకం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఏ ఒక్కరు గంజాయిని వాడవద్దని గంజాయి వాడడం వల్ల అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని యువత ఏ ఒక్కరు గంజాయి వాడకుండా చూడాలని తద్వారా మాదక ద్రవ్యాల రహిత నల్గొండగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గంజాయితో పాటు మత్తు మందుల నివారణలో భాగంగా పోలీస్ యంత్రాంగం ద్వారా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రత్యేకించి గంజాయి రహిత నల్గొండ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామని ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించి అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సిఈఓ గోనారెడ్డి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎక్సైజ్ సూపరిండెంట్ సంతోష్, డిఎస్పీలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలపై ప్రతిజ్ఞ చేయించారు.



## విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*




నల్గొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మిని జాబ్ మేళా విజయవంతంగా ముగిసిందని జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐదు ప్రముఖ కంపెనీలు హాజరు కాగా మొత్తం 117 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 56 మంది ప్రాథమిక ఎంపిక కాగా కెఎల్ గ్రూప్-9, అన్నపూర్ణ ఫైనాన్స్ లిమిటెడ్-2, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్-3, వేస్టీజ్-8 సంస్థలలో మొత్తం 22 మంది ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పన కార్యాలయం జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

## మున్సిపల్ కార్యాలయమా..? కల్యాణ మండపమా..?

*నాగార్జునసాగర్ 14 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో స్థానిక కౌన్సిలర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వేడుకలలో మున్సిపాలిటీ కమిషనర్, చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు పాల్గొన్నారని మున్సిపల్ కార్యాలయాన్ని ఫంక్షన్‌హాల్‌గా మార్చారని ఇలాంటి పుట్టినరోజు వేడుకలకు ఫంక్షన్‌హాల్ బుక్ చేసుకోని వేడుకలు నిర్వహించు కోవాలని స్థానికుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. గౌరవ ప్రదమైన కౌన్సిలర్ ఛాంబర్‌లో మీడియాను గాని ఇతరులను ఎవరిని అనుమతించరు అలాంటి ఛాంబర్‌లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం బాధకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పంట పొలాల్లో జాతీయ పక్షి నెమలి

**- అటవీ అధికారులకు అప్పచెప్పిన రైతు**

**- పొలాల్లో చలిన వడ్ల గింజలు తిని మృత్యువాత**

*గరిడేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాచవారిగూడెం గ్రామంలోని పంటపొలాల్లో బుధవారం జాతీయపక్షి నెమలి ప్రత్యక్షమైంది. పొలంలో చల్లిన వడ్ల గింజలు తిని కొట్టుకుంటుండగా పొలానికి చెందిన రైతు లక్ష్మయ్య చూసి సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. హుజుర్‌నగర్ అటవీశాఖ డివిజన కార్యాలయం సెక్షన్ అధికారి గోవర్ధన్ వెంటనే కాచవారిగూడెం గ్రామానికి వెళ్లి జాతీయపక్షి నెమలిని స్వాధీనం పరుచుకున్నారు. పొలంలోని విషపూరితమైన వడ్ల గింజలను తినడంతో నడవలేని స్థితికి చేరుకుంది. అధికారులు వెంటనే నెమలికి వైద్యం అందించేందుకు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా చనిపోయిందని సెక్షన్ అధికారి గోవర్ధన్ తెలిపారు. మృత్యువాత పడిన జాతీయపక్షి నెమలికి గరిడేపల్లి పశువుల ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించి దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిపారు.




# పద్మశాలిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి వల్లకాటి రాజ్‌కుమార్

మిర్యాలగూడ, ఆగస్టు 14 ప్రభాతవార్త

పద్మశాలిల సంక్షేమ కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి వల్లకాటి రాజ్‌కుమార్ అన్నారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడకు రాగా రాజ్‌కుమార్‌కు పద్మశాలిలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సాగర్ రోడ్డులో గలకొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. స్థానిక శ్రీలక్ష్మీకళ్యాణమండపంలో జరిగిన మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ఎన్నికల ప్రచార కార్యక్రమ సమావేశంలో పాల్గొని అయన మాట్లాడుతూ తెలంగాణంలో పద్మశాలిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈనెల 18న జరనున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తనకు(మగ్గంగుర్తు)కు ఓటేసి భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. తననుగెలిస్తే పద్మశాలిల సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణరాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు



రాపోలు వీరమోహన్, తాత్కాలిక రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు, మాజీ అధ్యక్షులు యాదగిరి, ప్రధానకార్యదర్శిఅప్పం శ్రీనివాస్‌రావు, మహిళా రాష్ట్ర ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, పున్నా శైలజ, వివిధ జిల్లాల అధ్యక్షులు వేముల వెంకన్న, చందా మల్లయ్య,సీతావైద్య కిశోర్, కొంగిరి నారాయణ, ప్రసాద్, రాపోలు శ్రీనివాస్, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి, శ్రీనివాస్, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

### వైద్య సేవల పట్ల అదనపు కలెక్టర్ సంతృప్తి

నేరేడుచర్ల ఆగష్టు 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమికఆరోగ్యకేంద్రంలో రికార్డులను తనిఖీ చేసి రోగులకు అందజేసే సేవలను పరిశీలించారు. ల్యాబ్, లేబర్‌రూమ్, ఆపరేషన్ థియేటర్‌లను పరిశీలించిన అనంతరం వార్డులలో చికిత్స పొందుతున్న మహిళతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రి ఆవరణ మొత్తం తిరిగి పర్యవేక్షించారు. ఆవరణలో ఉన్న పర్యావరణానికి హాని కలిగించే కానోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు. ఆస్పత్రికి డెలివరీ కేసులు అధికంగా వస్తున్నాయని స్టాఫ్ నర్సు ఒక్కరే ఉండటంతో 24 గంటల వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదనపు స్టాఫ్ నర్సును మంజూరు చేయాలని వైద్యాధికారిణి పున్నానాగినికోరారు. ఆస్పత్రిలో టాయ్‌లెట్స్ కొరత తీవ్రంగా



ఉందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పక్కనే ఉన్న మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డికి మున్సిపాలిటీ నిధులనుండి నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నేరేడుచర్ల, పాలకవీడు ఉమ్మడి మండలాల్లో ఇప్పటి వరకు 6 డెంగ్యు కేసులునమోదయ్యాయని, శూన్యపాడ్‌లో 2, శివాజీనగర్‌లో 2, పాత నేరేడుచర్లలో 2 కేసులు నమోదైనట్లు కేసులు నమోదైన ప్రాంతాలలో 50 మీటర్ల చుట్టుపక్కల శానిటేషన్ చేసినట్లు తెలిపారు. నేరేడుచర్లలో బుధవారం 92 ఓపి కేసులు రాగా వీరందరికీ సీజనల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని టైఫాయిడ్, చికెన్‌గున్య లాంటి కేసులు నమోదు కాలేదన్నారు. జనవరి నుండి ఆగష్టు వరకు 31 టిబి కేసులు నమోదు కాగా ఆగష్టు నెలలో ఒకే ఒక్క కేసు నమోదైనట్లు తెలిపారు. ఆస్పత్రికి అదనపు స్టాఫ్‌నర్సు, టాయ్‌లెట్స్ నిర్మాణంతోపాటు సెల్ కౌంట్ ఎక్విప్‌మెంట్ మంజూరికి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, సిహెచ్‌వో శ్రీనివాస్ డిప్యూటీ తహసిల్దార్ మౌనిక, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా విద్యార్థుల కబడ్డీ పోటీలు

మేళ్ళచెరువు ఆగష్టు 14 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా బాలికల, బాలుర కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా, ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. మేళ్ళచెరువు, వెంకట రామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, హేమ్లతండా, కింది తండా, మంగ లికుంట తండా, దుబ్బతండా, గాంధీనగర్‌తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజాపురంతండా గ్రామాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో, ఉర్దూ పాఠశాలల్లో, కస్తూరిబా బాలికల పాఠశాలలో, కబడ్డీ, వాలీబాల్, రింగ్‌బాల్ , క్రికెట్, ఖో.ఖో, రన్నింగ్, లాంగ్‌జంప్, క్యారమ్‌తోపాటు వివిధ రకాల ఆటల పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఎంఈవో భూక్య సైదానాయక్, ప్రధానోపాధ్యాయు లు కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డి, నర్సింహారావు, కోటేశ్వరరావు, షేక్ తస్లీం, రామకోటేశ్వరరావు, శ్రీధర్, నాగేశ్వరరావు, ఎల్.రమేష్, వీరస్వామి , కె.రమేష్, బ్రహ్మాచారి,



వీరయ్య, అనిల్‌కుమార్, సుదాకర్, కాసర్ల రమేష్, షేక్ ఫాతిమాబేగం, మాన్‌సింగ్, షేక్ షరీఫ్, రామునాయక్, నర్సింహారెడ్డి, బాలయ్య, పుల్లయ్య, హరిత, శ్రీనివాస్, దస్తగిరి, మదనాచారి, బాలు, వెంకటేశ్వర్లు, మురళీకుమారితోపాటు అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు స్కూల్ కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు ఆగష్టు 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీవిఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ బుధవారం సందర్భంగా సహస్ర నామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూ జలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ శివధనుంజయశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

### -మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ కోటేష్

మిర్యాలగూడ, ఆగస్టు 14 ప్రభాతవార్త



విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ రువ్వ కోటేష్ అన్నారు.బుధవారం స్థానిక నారాయణహైస్కూల్‌లో విద్యార్థులకు ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, ఎంవీయాక్ట్, ఎన్‌డిపిఎస్‌యాక్ట్, ర్యాగింగ్ నిషేధ చట్టం, సైబర్ నేరాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ సైబర్ నేరాలు చిన్న పిల్లల ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయని పరిచయం లేని వ్యక్తులు తినుబండారులు ఇస్తే తిరస్కరించాలని,ఎవరైనా మిమ్మల్ని ఇబ్బందిపెడితే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలపై ఎక్కకూడదన్నారు.

## నేడే జూనియర్ కాలేజ్ అడ్మిషన్ ప్రారంభం

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో శాసనసభ్యులు మందుల సామేలు చేతుల మీదుగా ప్రారంభమయ్యే జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. డీఐఈఓ భాను నాయక్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజా మోహన్ రావు, లెక్చరుల సంఘం నాయకులు వీరమల్ల బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీను, అధ్యాపక బృందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీఓగా బదిలీ అయిన మానే ఉమాదేవి, సూపరింటెంట్ ఇన్నా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పదోన్నతిపై వెళ్లిన పంచాయతీరాజ్ ఏఈ తులసి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు సతీష్ కుమార్, శిరీష, సాయిలు బదిలీ కావడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏపీవో లింగంపల్లి నరసయ్య, టైపిస్టు మెరుగు సుదర్శన్, ఈసీలు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధి నివారణకు చర్యలు

## వార్త కథనానికి స్పందించిన ఆరోగ్య అధికారులు

*పెన్‌పహాడ్,14ఆగష్టు,ప్రభాతవార్త:*

ఈ నెల 11న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన " విజృంభిస్తున్న విష జ్వరాలు" కథనానికి స్పందించి ఆరోగ్య అధికారులు మండలంలోని డెండ్యూ కేసులు నమోదు అయిన భక్తాళ్ళపురం ఉప కేంద్రం ధర్మపురం గ్రామంలో బుధవారం జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్‌రాజు ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి నివారణకు ఆరోగ్య సిబ్బందిచే గ్రామంలోని డెంగ్యూ కేసులు నమోదు అయిన గృహ పరిసర ప్రాంతాల్లోని 84 గృహాల్లో పైరిత్రం స్ప్రే చేసి సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంల ఎంపిడివో సంజీవయ్య, హెచ్ ఈవో చంద్రశేఖర రాజు, పంచాయతీ కార్యదర్శి మునీర్,ఏఎన్ఎం సరిత,ఆశా కార్యకర్తలు ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.







# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*మోతె,14ఆగష్టు,ప్రభాతవార్త:*



మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ ,జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా సేవకై కృషి చేశారని ,అభయం ఇచ్చే మహోన్నత వ్యక్తి అన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజా సేవలో కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గూగులోతు శంకర్ నాయక్,పల్స మల్సూర్ గౌడ్, రవిగౌడ్, ముత్తయ్య,గుండాల గంగులు,దేవుల సుధాకర్,భిక్షం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

*త్రిపురారం,14ఆగష్టు,ప్రభాతవార్త:*



భారతదేశ ఔన్నత్యాన్ని తెలియజేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో బుధవారం మండల కేంద్రంలో దుకాణాలలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో అసువులుబాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జాతీయ జెండాలను ప్రతి ఇంటిపై ఎగురవేసే కార్యక్రమాన్ని జాతీయ భావంతో చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలతో పార్టీ నాయకులు నరసింహ, సిద్ధాంతి కృష్ణ,జానకి రామ్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే జీవ వైవిధ్యం పెంపొందుతుంది

*మోతె,14ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో పాఠశాల ఆవరణలో,రామాలయం, కాటమరాజు గుడి,పల్లె ప్రకృతి వనంలో మొక్కలను నాటుతూ జీవ వైవిధ్య అభివృద్ధి కొరకు ఐటిసి, గ్రీన్ క్రాస్ సంస్థలు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే మన గ్రామంలోనే మొక్కల పెంపకం చేపడుతున్నామని,దీనిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రీన్ క్రాస్ సంస్థ మండల ఆర్గనైజర్ భూక్య వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల,పంచాయతీ కార్యదర్శి రేణుక ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ ఉపాధిహామి పథకం నుండి గ్రామంలో అనేక మొక్కలు నాటుతున్నారని,దీనిమీద అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నాటిన ప్రతి మొక్కను పెంచే విదంగా సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరుతూ ఐటిసివారు ,గ్రీన్ క్రాస్ సంస్థవారు మొక్కలను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామి క్షేత్ర స్థాయి సిబ్బంది మల్లయ్య,అంగన్వాడీ టీచర్ పార్వతి, మాజి సరపంచ్ గంగులు,గ్రామ పెద్దలు నరసయ్య, లింగమ్మ,తిరుపతయ్య, మహిళా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో తిరంగా యాత్ర

## తిరంగా యాత్రలో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వరరావు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ నుండి కుడ రోడ్డు, కొత్త బస్టాండ్, గాంధీ విగ్రహం, శంకర్ విలాస్ సెంటర్ నుండి రైతు బజార్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలు చేతబూని భరతమాత వేషధారణతో జాతీయ జెండా పట్టుకొని చైతన్య రథంపై నిలుచొని ఉన్న అమ్మాయితో, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జాతీయ జెండాలు చేతబూని తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని బాబు జగ్జీవన్ రావ్, మహాత్మా జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాలిగంటి వీరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నర్సింహ, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి.అబిద్, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్, పార్టీ మండల అధ్యక్షులు పందిరి రాంరెడ్డి, వెన్న శశిధర్ రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, మాజీ కౌన్సిలర్స్ రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వ్యాధుల నిర్మూలనకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్ల ఆగష్టు 14 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాలలో దోమల నిర్మూలనకై ప్రత్యేక చర్యలు చేపట్టడంతోపాటు సీజనల్ వా ్యధుల నిర్మూలనకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయనాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, బీఎస్పీ నాయకులు కర్రిసతీష్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపిడివో సోమసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించి పలె ్ల, పట్టణం అనే తేడా లేకుండా ప్రజలందరు డెంగ్యు, చికెన్‌గున్య, టైఫాయిడ్, మలేరియా వా ్యధులతో అల్లాడిపోతున్నారన్నారు. అన్ని గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్తను మెరుగుపరచడంతోపాటు ప్రతిరోజు దోమల మందు పిచికారీ చేయించాలని కోరారు. ఈ కార ్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, బిఎస్పీ నాయకుడు నాగార్జున,సామాజిక ఉద్యమకారుడు ఇంతియాజ్, రైతు సంఘం నాయకులు కటికోట వెంకన్న, బొల్లం అశోక్ పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ బహుకరణ

*నూతనకల్,14ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన తూముల సురేందర్ కుమార్తె తూముల దివ్య జ్ఞాపకార్థం బుధవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్‌ను బహుకరించడం చాలా అభినందనీయమని బిసి సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు గ్రామస్తుల సహాయ సహకారాలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బయ్యా గంగయ్య,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో రెండు నూతన గ్రామ పంచాయితీలు ఏర్పాటు

*నేరేడుచర్ల ఆగష్టు 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో నూతనంగా రెండు గ్రామపంచాయితీలు ఏర్పాటయ్యాయి. మండలంలోని కల్లూరు గ్రామపంచాయితీ పరిదిలోని లాల్ లక్ష్మిపురం, ఫత్తేపురం గ్రామపంచాయితీ పరిదిలోని జానల్‌దిన్న గ్రామాలు నూతన పంచాయతీలుగా ఏర్పడా ్డయి. ఇప్పటి వరకు మండలంలో 17 గ్రామపంచాయితీలు ఉండగా ఈరెండు గ్రామ పంచాయితీలతో 19 గ్రామ పంచాయితీలుగా కానున్నాయి.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

## -భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని వెదిరె రాంచంద్రారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విద్య సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన స్థానిక పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన అందుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయన్నారు. పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉంది, వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్స్‌దేన్నారు. అంతకుముందు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరమణ కాలనీలో నూతనంగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణంతోపాటు పైపులైన్ల పొడిగింపు పనుల కొరకు మంజూరైన 10 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జూలూరు



గ్రామంలో ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు మంజూరైన 13 లక్షల పనులకు ఎంపీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీరాములు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాఠశాల విద్యార్థుల, అభినవ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు స్వాతంత్ర ఉత్సవాల్లో పాల్గొనాలి

## -బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్

భువనగిరి ప్రభాతవార్త:

భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయం నుండి తిరంగు బైక్ ర్యాలీని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరధ, హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కో కన్వీనర్ పాదరాజు ఉమా శంకర్ రావులు ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ బీజేపీ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమై నల్గొండ చౌరస్తా, వినాయక చౌరస్తా, మీదుగా పాత బస్టాండ్, రైతు బజార్ సావర్కర్(హైదరాబాద్) చౌరస్తా మీదుగా శివాజీ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు తమతమ ఇండ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగిరేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు నేడు జరిగే స్వాతంత్ర ఉత్సవాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి



పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, భువనగిరి సదాని ఆనందం, దిండు భాస్కర్, బట్టు క్రాంతి, నీలం రమేష్, వై.జయంతి, సురేష్ రెడ్డి, దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్, జనగాం నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఉందని తెలిసిన వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నటువంటి సమస్యను కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ గౌడ్ యాదగిరిగుట్ట విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా త్వరితగతిన స్పందించి మరమ్మతుల చేపట్టి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌ల సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కౌన్సిలర్ బబ్బూరి మౌనిక, శ్రీధర్ గౌడ్‌కి, యాదగిరిగుట్ట విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ, గ్రామాల పరిధిలో ఇలాంటి సమస్యలు చాలా వరకు ఉన్నాయని, విద్యుత్ అధికారి ఇదే తరహాలో వీలైనంత త్వరగా అందరి సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## రూ.40వేలు విలువైన మైక్ సెట్‌ను బహూకరించిన దాతకు సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం దూది వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో చేరారు. పాఠశాలకు సుమారు రూ.40వేల విలువగల సౌండ్ సిస్టటం బహుకరించిన డాక్టర్ కట్కం భాస్కర్‌కి సన్మానించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ.. పాఠశాలకు సేవలందించేవారు. భగవంతునితో సమానమని కొనియాడారు. దాత భాస్కర్ మాట్లాడుతూ.. చిన్నారులకు తన వంతు సేవలందించడం నాకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, ఎన్.నరసింహచారి, ఆర్.రవీందర్, జి.శ్రీనివాస్, కే.ఎలేందర్ రెడ్డి, వి.కనకయ్య, బి.దేవి, సిహెచ్.విజయ్, ఎం.మధు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సింగారం మాజీ సర్పంచి మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచి వంపు బాల లింగయ్య బుధవారం వేకువ జామున గుండె నొప్పితో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల అన్ని పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం మచ్చలేని మనిషిగా వంపు బాల లింగయ్య సేవ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దాచే పల్లి రాజులు అన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త



## ఆన్లైన్‌లో వచ్చిన లింకులను ఓపెన్ చేసి మోసపోవద్దు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బండ సోమవారం గ్రామానికి చెందిన కొల్తురి బాలరాజు తండ్రి రాములు అనే వ్యక్తి బుధవారం ఆన్లైన్‌లో పార్ట్ టైం జాబ్ ద్వారా టాస్కులు చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని గుర్తు తెలియని వ్యక్తులు లింకు పంపించగా అట్టి లింకును ఓపెన్ చెయ్యడం ద్వారా తన యొక్క బ్యాంకు ఖాతా నుడి రూ.40వేలు పోగొట్టుకున్నాడు. తెలియని లింకులు ఓపెన్ చేసి ఆన్లైన్‌లో టాస్కులు చేస్తే డబ్బులు వస్తాయని గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని రూరల్ ఎస్సై సూచించారు.

-రాయగిరిలో

శనిగల నర్సింగరావు తండ్రి రామస్వామి కిరాణం షాపు వ్యక్తి ధని లోన్ ఆప్ ద్వారా లోన్ వస్తుందని గుర్తు తెలియని వ్యక్తులు తన ఫోన్‌కి మెసేజ్ పెట్టగా అతడు వారి మాటలు నమ్మి తన వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు తెలియజేయడం ద్వారా అతని యొక్క బ్యాంకు ఖాతా నుండి సుమారు 36 వేలు పోగొట్టుకున్నాడని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఆన్లైన్‌లో వచ్చిన మెసేజ్‌లను గాని ఫోన్‌లను గాని, అట్టి ఫోన్‌లకు సమాధానం గాని ఇవ్వవద్దు అని, ఆన్లైన్‌లో లోన్లు ఇప్పిస్తామంటే నమ్మి మోసపోవద్దని, ఒకవేళ గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయిన యెడల వెంటనే 1930 సైబర్ క్రైమ్‌కు కాల్ చేసి దరఖాస్తు చేసుకోవాలని, పై రెండు ఇన్సిడెంట్స్‌లో ఐటీ ఎక్ట్‌లో కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## అమరవీరులను స్మరించుకకుందాం

భువనగ్గిరి ప్రభాతవార్త:




అమర వీరులను స్మరించుకుందామని జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామసుందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వి.కృష్ణలు అన్నారు. పార్టీషియన్ హర్రర్స్ రిమెంబరెన్స్ డే పురస్కరించుకొని బుధవారం లీడ్ బ్యాంకు కార్యాలయం, కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వవహించిన ఫోటో ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ విభజన సమయంలో జరిగిన హింసాత్మక సంఘటనలను గుర్తుకు తెచ్చుకొని బాధితులను గౌరవవించడానికి పార్టీషియన్ హర్రర్స్ రిమెంబరెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు అధికారి కే.శివరామకృష్ణ పేర్కొన్నారు. పార్టీషియన్ హర్రర్స్ రిమెంబరెన్స్ డే పురస్కరించుకొని కెనరాబ్యాంకు బ్రాంచ్ ముందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో విభజనకు సంబంధించి చారిత్రక చిత్రాలు, కథనాలు కళ్లకు కట్టినట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఫోటో ప్రదర్శన 15వ తేదీ వరకు కొనసాగుతుందని, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ప్రదర్శనను తిలకించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన బుగ్గ నవీన్

ఆలేరు ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో ఆలేరు మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.



# లింగగిరి మేజర్ కాలువ చివరి భూములకు నీళ్లందించాలి

## కాలువలో నిల్చుని సిపిఎం నాయకుల నిరసన

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 14 ప్రభాతవార్త

సాగర్ ఎడమ కాలువ అనుబంధమైన లింగగిరి మేజర్ కాలువ కింద ఉన్న చివరి భూములకు నీరందంచి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రా ష్ట్రకమిటి సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం రైతులు, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి లింగగిరి మేజర్ కాలువ దుస్థితిని తెలియజేస్తూ కాలువలో ధర్నా చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ లింగగిరి మేజర్ 9 కిలోమీటర్ల పరిధి వరకు 6 వేల ఎకరాలు సాగవుతుందని తెలిపారు. ముఖ్య ంగా పట్టణపరిధి నుంచి 3 కిలోమీటర్ల వరకు మేజర్ కాలువ పూడిక, చెత్త చెదారం రాళ్లతో నిండి నీరు పారేవిధంగా లేకుండా పోయిందని అన్నారు. ఎన్ఎస్పీ అ ధికారులు కాలువ అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. రైతులు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి నాట్లు వేసుకొని ఉన్నారని నీరందకపోతే నారుమళ్లు ఎండి పోతాయని అన్నారు. అధికారులు వెంటనే కాలువ ఆధునీకీకరణ పనులు చేపట్టి చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ ఏఈ శ్రీనివాస్‌కు సమస్యను తెలియజేయగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుపాశం వీరబాబు, రేపాకుల మురళి, సిపిఎం ప్రజా సంఘాల నాయకులు వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి, పంగ వెంకట్, రైతులు చింతల నర్సింహారావు, లొడంగి ఎల్లయ్య, నర్సింహారావు, కడాల వెంకన్న, బాబు, గోపి, చింతల రామకృష్ణ, జాల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తిరంగా యాత్ర నిర్వహించారు. బిజెపి కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు ఇంటి రవి అధ్యక్షతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకురాలుచల్లా శ్రీలతారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగష్టు 15న దేశ పౌరులు అందరు కూడా విధిగా తమ ఇంటి మీద మరియు వ్యాపార కేంద్రాలు, సంస్థల వద్ద ప్రతి ఒక ్కరు జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సమైక ్యంగా ముందుకు వెళుతుందని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పత్తిపాటి విజయ్, గుండెబోయిన వీరబాబు, కుక్కడపు



వెంకటేశ్వర్లు, పాలిశెట్టి అంజయ్య, నరినాయక్, కుందూరు కోటిరెడ్డి, గుండ్రెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, కీత శ్రీను, దుండిగల ఎల్లయ్య, జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండు పాపయ్యగౌడ్ సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 14 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గుండు పాపులు చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికారు ్జున్, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగానినాగన్నగౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గుండు పాపయ్యగౌడ్ పెద్ద ఖర్మ సందర్భంగా నిర్వహించిన సంతాపసభలో వారు మాట్లాడుతూ నాటి తరం కాంగ్రెస్ నేతగా పార్టీకి ఆయన చేసిన సేవ గుర్తు చేస్తూ నిబద్ధత కలిగిన నేతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టె వెంకట రామయ్య, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూ ్ర్ అలీ, సైదా మేస్త్రి, వల్లపుదాసు కృష్ణగౌడ్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కోలపూడి యోహాన్, ఎడవెల్లి వీరబాబు, కందుకూరి రాము, అయిల వెంకన్నగౌడ్, బంటు సైదులు, నందిగామ శ్రీను, చలికంటి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అన్నదానం

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 14 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, 10వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దివంగత బాచిమంచి గిరిబాబు జయంతి సందర్భంగా జిప్సి అనాధ పిల్లల ఆశ్రమంలో విద్యార్థులకు అన ్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ గ్రామపంచాయితీ వార్డు సభ్యునిగా, బ్రాహ్మణ, కాంగ్రెస్ నాయకుడిగా బాచిమంచి గిరిబాబు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యా యవాదులు నారపురాజు శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, వాసుదేవరావు, పులిచింతల సత్యనారాయణరెడ్డి, తాటి శేఖర్‌రెడ్డి, శ్రీనివాసచారి, దేవరం సురేష్‌రెడ్డి, మేడి రవి, లింగరాజు, బాచిమంచి గిరిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు హరా ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పట్టిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా దేశంలో ప్రతి ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో పాలుపంచుకోవడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను చందర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చి బాబు, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు వాల్మీకి అజయ్, జనరల్ సెక్రటరీలు సురేష్, ఆకుల దేవేందర్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మేనేజర్ రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్‌నగర్ ప్రిన్సిపాల్‌గా భూక్య శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 14 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుజూర్‌నగర్ ప్రిన్సిపాల్‌గా భూక్య శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి ఎం.భీమార్జున్‌రెడ్డి బదిలీపై మిర్యాలగూడ వెళ్లడంతో, ఇటీవల బదిలీపై హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన హిస్టరీ అధ్యా ్యపకులు శ్రీనివాస్‌ను ఉన్నత విద్యాశాఖ కమీషనరేట్ నుంచి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్ ్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీనివాస్‌ను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు, శాలువాతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రియాంక, రామారావు, సునంద, డాక్టర్ నాగేష్, బాలరాజు, శ్రీనివాసరావు, నాగార్జున, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మాలతి. మట్టయ్య, యోగి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 14 ప్రభాతవార్త



కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు కెనరాబ్యాంక్ మేనేజర్ బాలాజీనాయక్ రూ.16 వేలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జయవాణి మాట్లాడుతూ కెనరా బ్యాంక్ తమ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు చదువుల విషయంలో సహాయం అందించడానికి కార్పోరేట్ సంస్థలు, వ్యాపారస్తులు ముందుకు రావాలన్నారు. బ్యాంకు అధికారులు భవిష్యత్‌లో మరింత మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తారని ఆశాభావం వ ్యక ్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, బయ్యారపు శ్రీదేవి, కొండా వెంకటేశ్వర్లు, మాతంగి ప్రభాకర్, ప్రసాద్, విజయలక్ష్మి, శైలజ, జనార్ధన్‌రెడ్డి, అస్మాముబిన్, పాశం శేఖర్ పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కారం చేయండి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పళ్ళు వార్డులలో లూజు లైన్లు ఉండి విద్యుత్ సమస్యలు అనేకం ఉన్నాయని, అలాగే రూరల్ ప్రాంతాల్లో కూడా సమస్యలు ఉన్నాయని మున్సిపాలిటీ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు చెప్పారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినయోగదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో లూజ్ లైన్లు ఉన్నచోట కొత్త పోల్ వేయకుండా ఉండడం వల్ల విద్యుత్ సమస్య ఏర్పడుతుందని, కొన్ని ప్రాంతాలలో స్తంభాలు నాటారు గాని వైర్లు లాగలేదని చెప్పారు. విద్యుత్ ఏఈ వేణుగోపాల్ వినియోగదారుల నుంచి వచ్చే ఫోన్‌కు కనీసం స్పందించరని చెప్పారు. విద్యుత్ సిబ్బంది. పలు ప్రాంతాల నుండి అనేక సమస్యలు ఉన్నాయని వినయోగదారులు ఫిర్యాదు చేశారు. ఎస్ఈ పాల్ రాజు మాట్లాడుతూ.. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమలగిరిలో ప్రత్యేకంగా దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఏడి రాములు నాయక్, ఏఈ వేణుగోపాల్, 



కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, పట్టా శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, జుమ్మిలాల్, మాజీ ఎంపీపీ శోభారాణి, పీఏసి చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఇట్టి వెంకటరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ ఇస్తారి, లైన్మెన్ వీరమల్లు, వ్యాపారస్తులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# మోత్కూర్ సమస్యలపై కమిషనర్‌కు అఖిలపక్షం వినతిపత్రం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు రేఖలతో మాట్లాడుతూ.. స్టేట్ బ్యాంక్ ప్రాంతంలో వాహనాలను బయట నిలుపుతుండడంతో బ్యాంక్ ఎదురుగా ట్రాఫిక్‌కు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యకు వెంటనే పరిష్కారం మార్గం కనుగోనాలని వారు సూచించారు. మటన్, చికెన్ దుకాణాలు ఊరు బయట ఉన్న నిర్వహించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, మున్సిపాలిటీ కేంద్రంలో ఫామ్ హౌజ్‌లు నిర్మించుకొని వాటిలో గేదలు, ఆవులు పెంచుతుండడంతో వాటి యొక్క మలమూత్ర విసర్జనులతో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ లాంటి జ్వరాలు వస్తున్నాయని, అటువంటి వాటిని గ్రామం నుండి తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ నాయకులు గడ్డం నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అఇలిమల్లు, 



గుండడగోని రామచంద్ర గౌడ్, బయని రాజు, బీజేపీ నాయకులు మరాటి అంజయ్య, సీపీఐ నాయకులు అన్నపు వెంకన్న, పుల్కర మల్లేశం, సీపీఎం నాయకులు బొల్లు యాదగిరి, టీడీపీ నాయకులు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలలపై విద్యార్థులు చేత ప్రతిజ్ఞ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులచేత బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలు మాదకద్రవ్యాల వలన ఎంతో మంది జీవితాలు చికటిమయమవుతు ఉన్నాయని, నేటి యువత మాదకద్రవ్యాలు బారిన పడకుండా సరైన మార్గంలో ఉండాలన వారికి సూచించారు. సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ, పిల్లల చేత ప్రతిజ్ఞ చేయిస్తూ పిల్లలు ఎవరు కూడా మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకూడదని, వాటి వలన తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ కైరునిషా, అంగన్వాడీ టీచర్లు మంజుల, అశ్విని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన గవర్నర్‌ను కలిసిన రెడ్ క్రాస్ సభ్యులు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఐఆర్‌సిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిష్టు దేవ్ వర్మను బుధవారం రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు హైదరాబాద్ రాజభవన్‌లోని దర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నరసింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల మహేందర్ రెడ్డిలు గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రంలో రెడ్ క్రాస్ చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు తను పూర్తి సహకారాన్ని అందిస్తానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి వార్త

**తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం**

# ఉపన్యాస పోటీలో స్పందనకు ప్రథమ బహుమతి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా జిల్లా స్థాయిలో జరిగిన ఉపన్యాస పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొడ్డుపల్లి స్పందన జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి గెలుపొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. నల్లగొండ జిల్లాలోని 33మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ ఉపన్యాస పోటీలలో పాల్గొనగా కొండమల్లేపల్లి తమ పాఠశాల విద్యార్థిని గెలుపొందడం చాలా గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు.

# క్యాబినేట్ సబ్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన

**మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

**తుంగతుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



ప్రతిదానికి ప్రభుత్వం క్యాబినేట్ సబ్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను గాలికి వదిలేసింది. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన రూ.4వేల పెన్షన్ ఇంత వరకు ఊసే లేదు. మహిళలకు ఇస్తానన్నా రూ.2500ఆర్థిక సాయం మాటే మరచిపోయింది. రైతు భరోసా ఇవ్వడానికి సబ్ కమిటీ రేషన్‌కార్డు ఇవ్వడానికి సబ్ కమిటీ ఇలా అవసరం లేని సబ్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. గోదావరి జలాలు మేడిగడ్డ ద్వారా పారుతున్న తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలకు నీరివ్వకుండా రైతుల ఉసురు పంచుకుంటుందని గత ప్రభుత్వం విడుదల చేసిన పనులు తప్ప ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా నిధులిచ్చి మొదలు పెట్టిన పనులు ఒక్కటి కూడా లేదని ఇకనైనా గత ప్రభుత్వాన్ని తిట్టడం మాని ప్రజలకిచ్చిన వాగ్ధానాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలని అన్నారు.

# హోటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మున్సిపాలిటీ సూర్యాపేట రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సురభి హోటల్ మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పట్టణ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, పీఏసిఎస్ డైరెక్టర్ కిస్టు నాయక్, పత్తేపురం సుధాకర్, రషీద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి అంగన్వాడీ సూపర్వైజర్‌గా కందుకూరి మంగమ్మ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి అంగన్వాడీ సూపర్వైజర్‌గా కందుకూరి మంగమ్మ బుధవారం విధులలో చేరారు. ఈమె గతంలో మోత్కూర్ మండలంలో పనిచేసి బదిలీ భాగంగా తిరుమలగిరి మండలానికి వచ్చారు. ఈమె తుంగతుర్తి సీడీపిఓ పరిధిలో పనిచేస్తారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

–విశ్రాంతి ఆచార్యులు నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

రేగొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విశ్రాంతి ఆచార్యులు నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ, జయశంకర్ భూపాలపల్లి జల్లా ఐదవ మహాసభను జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పైన ఉన్న జీవజలంలో మానవుడి మేదస్సు గొప్పదని అన్నారు. మానవుడు తన విజ్ఞానం వలన ఇతర ప్రాణుల కంటే మెరుగైన జీవన విధానం సాగిస్తున్నాడని అన్నారు. ఇతర జీవులను తన ఆధీనంలో ఉంచుకొని భూమిపై నుండి అంతరిక్షంలోకి వెళ్లిప్రయోగాలు చేస్తున్నాడని తెలిపారు. వీటన్నిటికి కారణం చదువుకోవడం వలన విజ్ఞానం సంపాదించడమేనని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంచుకొని భారతదేశంలో రాబోయే భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు కావాలని కోరారు. చదివే క్రమంలో తను నేర్చుకున్న విజ్ఞాన అంశాలను నిత్యజీవితంలో అమలు చేయాలని తెలిపారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవడం వలన వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఎలా



రక్షించుకోవచ్చో వివరించారు. ఇంటి చుట్టుపక్కల ఉండే గుంతలు, పాత వాటర్ ట్యాంకులు, కొబ్బరి బోండాలలో నీరు నిలువకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఫ్రైడే అని డ్రైడేగా నిర్వహించుకోవాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. హ్యాండ్ వాష్‌లోని స్టెప్స్ ప్రకారం ఎలా శుభ్రం చేసుకోవాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల తిరుపతి గౌడ్, ప్రధానోపాధ్యాయులు రంజిత్ కుమార్, విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ వేల్పుల రాజు, జిల్లా కోశాధికారి బొట్ల కుమార్, ఒల్లాల లక్ష్మణ్, ఆంజనేయులు, నరసింగం, బొట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

ఏటూర్‌నాగారం, ఆగస్టు 14, ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు గాడిచర్ల శేఖర్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి బస్టాండ్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ సమైఖ్యతను కాపాడుతూ భావి తరాలకు దేశ భక్తి స్ఫూర్తి నింపాలని సూచించారు. ప్రతి ఇంటిపై స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాజుద్దీన్, బీజేపీ జిల్లా నాయకులు పల్లా బుచ్చయ్య, గండేపల్లి సత్యం, మరియు వినుకొల్లు చక్రవర్తి, గడ్డం సత్యం, విద్యార్థినీ, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిది - జయశంకర్ భూపాలపల్లి



అన్ని పాఠశాలల విద్యార్థులకు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబందిత జిల్లా అధికారులను అదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య పంచాయతీ రాజ్, మున్సిపల్, సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు పరీక్షలు నిర్వహణలో వ్యాధులు ప్రబలిన విద్యార్థులు వివరాలు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు పెంచాలని సూచించారు. మురుగునీరు, నీటి నిల్వ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. కుక్కల వృద్ధి నియంత్రణకు కు.ని శస్త్ర చికిత్స కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని, ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనో కార్పస్ మొక్కలు తొలగిస్తున్న సందర్భంగా వాటి స్థానంలో పర్యావరణ పరిరక్షణక ఉపయోగపడే మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అటవీ అధికారి సునీత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, వైద్యాధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి తొలిమొక్కులు ప్రారంభం

–ఆలయాన్ని శుద్ధి చేసిన విశ్వబ్రహ్మణ కుల పెద్దలు

–అమ్మవారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక ఆలంకరణ

–నేటి నుండి ప్రారంభం కానున్న గ్రామస్థుల మొక్కులు



**గణపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త** శ్రావణ మాస ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోచమ్మ తల్లికి విశ్వబ్రహ్మణ కుల పెద్దల ఆధ్వర్యంలో బుధవారం తొలి మొక్కులు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం విశ్వబ్రహ్మణ కుల పెద్దల కుటుంబాల ఆధ్వర్యంలో ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వబ్రహ్మణ కుల పెద్దల పూజల అనంతరం గురువారం నుండి గ్రామస్తులు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించ నున్నారు. అమ్మవారికి తొలి పూజలను కుల పెద్దల పూజారులు చిలుమోజు పెద్దరాజు శంకర్, భాస్కర్, రాజు, కిరణ్, బాలాజీ, నవీన్, చిలుమోజు ప్రమీల, వీరలక్ష్మి, రాధిక, బాలాజీ, సరోజన, రాజయ్య, ఉమాదేవి, మమత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుపల్లి నుండి నైన్‌పాక బీటి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త** సిఎస్ఆర్ నిధుల నుండిగ రూపాయలు 320 లక్షలతో నిర్మించనున్న నేరేడుపల్లి నుండి చిట్యాల మండలం 9:1వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసి తొందరగా ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యూలర్ జిల్లా పంచాయతీ అధికారిని నియమించాలని వినతి

**నల్లబెల్లి, దుగ్గొండి 14, ప్రభాతవార్త** మండలంలోని సబ్‌పోస్టు ఆఫీసు రిజిస్టార్ పోస్టు ద్వారా రెగ్యూలర్ జిల్లా పంచాయతీ అధికారిని నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డా.సత్యశారదకి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి రెగ్యూలర్ అధికారి లేకపోవడం బాధకరం. వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారింది. జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంలో సానుకూల దృక్పతంతో ఇట్టి సమస్యను పరిష్కరించాలని రెగ్యూలర్ డిపివోను నియమించాలని జిల్లా కలెక్టర్‌ని హృదయ పూర్వకంగా వేడు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో పొడేటి కిషోర్ పాల్గొన్నారు.

# అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలి

–జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**పరకాల, ఆగస్టు 14, ప్రభాతవార్త** డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలకు సంబంధించి అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో వార్డులలో ఉన్న రోగులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసరమైన మందులను తగినన్ని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాదులకు సంబంధించి మలేరియా, డెంగ్యూ జ్వరాలకు సంబంధించిన కిట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలకు ఇక్కడి రాపిడ్ టెస్టులు నిర్వహించి వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిష్టర్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్లేట్లెట్ కౌంట్‌ను తెలుసుకోవడానికి ఉపయోగించే యంత్రాన్ని ఏదైనా పిహెచ్‌సి నుంచి తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ కొడూరి లలితాదేవి, ఆర్డీవో నారాయణ, ఆసుపత్రి సూపర్డెంట్ గౌతమ్‌చౌహాన్, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని అందరూ కాపాడుకోవాలి

–సిఎస్ఐ పరకాల మిషన్ చైర్మన్ ప్రత్యూష్ బాబు కురియన్

రేగొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త



పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని సిఎస్ఐ పరకాల మిషన్ ప్రత్యూష్ బాబు కురియన్ అన్నారు. బుధవారం మండలంలోని భాగిర్తిపేట సిఎస్ఐ చర్చిలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఈఎస్ఐ పరకాల మిషన్ చైర్మన్ ప్రత్యూష్ బాబు కురియన్ మాట్లాడుతూ చర్చి ఆవరణంలో మొక్కలు పెంచి పచ్చ తోరణంల తయారు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెండ్యాల బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయ్

## ఏరియా ఆసుత్రి నిర్వహణ తీరుపై అదనపు కలెక్టర్ అగ్రహం

*మిర్యాలగూడ, అగస్టు 14 ప్రభాతవార్త*

మరుగు దొడ్లు..ఏంది ఇంత అధ్వానంగా ఉన్నాయి..నిర్వహణ తీరు ఇదేనా..ఇలా ఉంటే రోగులకు రోగాలు పెరుగుతాయా..తగ్గుతాయా అని స్దానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ టి.పూర్ణచందర్‌రావు అసుప్రతి వైద్యులు, సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా అసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. అసుపత్రిలో జనరల్, గైనకాలజీ వార్డులనుసందర్శించి రోగులకు వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. అసుపత్రికి సుమారు 99మందికి జ్వరం వస్తే రక్తపరీక్షలు చేసి ముగ్గురికి డెంగ్యూ నిర్ధారించినట్లు వైద్యులు కలెక్టర్‌కు చెప్పారు. విష జ్వరాలు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు





తీసుకోవాలన్నారు. ఏరియా అసుపత్రిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించా లన్నారు. అసుపత్రికి అవ సరమైన పరికరాలను సమకూరుస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుమంటామన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.మరోసారి ఏరియా అసుపత్రిని తనిఖీ చేస్తామన్నారు. అయన వెంట కమిషనర్ ఎండి యూసుఫ్, ఏరియా అసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరధ్, డిఈ వెంకన్న, శానిటరీ ఇన్స్ పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

# తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*తుంగతుర్తి, ఆగష్టు 14 ప్రభాతవార్త:*

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆసుపత్రిలోని గదులను, స్టోర్ రూములను కలియ తిరు గుతూ పరిశీలించడంతో పాటు రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వ ఉన్న రూములో రికార్డులను పరిశీ లించి ఎంత స్టాకు ఉందో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 100పడకల ఆసుపత్రి నిర్మాణం ఆగిపోయిన విషయం జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. ఆసుపత్రిలో రక్త



పరీక్షలకు వచ్చే రోగాల నుండి సేకరించిన నమూనాలను జిల్లా ఆసుపత్రికి వాహనంపై తీసుక వెళ్లాల్సి ఉండగా ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అట్టి విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆయన వెంట ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహసీల్దార్ కంటమయ్య, ఎంపీడీవో శేషుకుమార్, ఎంఈవో బోయిన లింగయ్య, ఆసుపత్రి సిబ్బంది, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో భద్రత,నాణ్యత పాటించాలి

### బ్లాక్‌స్పాట్స్,ప్రమాదపు మలుపులు లేకుండా నిర్మాణం జరగాలి

### ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు,14ఆగష్టు,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గంలో చేపట్టే నిర్మాణంలో నాణ్యత,భద్రత పాటించాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణానికి సంబంధించి హైద్రాబాద్‌లోని తన నివాసంలో బుధవారం నల్లగొండ ఆర్‌అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించారు.రోడ్ల వెడల్పు సందర్భంలో గ్రామాలలో నూతన డ్రైనేజీలు ,వాటిపై ఫుట్ పాత్ నిర్మించేలా డిజైన్ రూపొందించాలని సూచించారు. ప్రమాదాలు జరుగుకుండా ప్రమాణాలు జరిగే మూలమలుపులను గుర్తించి వాటిని స్ట్రైట్‌గా చేయాన్నారు.మూల మలుపుల వద్ద అవసరమైతే భూసేకరణ చేసి, సమస్యలేకుండా ప్రమాదాలు జరుగకుడా భద్రతతో శాశ్వత నిర్మాణం చేపట్టాలని సూచించారు. మునుగోడు పట్టనంలో రోడ్డు వెడల్పు తాస్నానిగూడెం నుడి ,చండూరు నూతన రోడ్డు నిర్మాణం,బంగారిగడ్డనుండి నాగార్జున సాగర్‌రోడ్డు వరకు వయా నాంపల్లి,మేళ్లవాయిరోడ్డు వెడల్పు పనులు,ఇందులో భాగంగా నాంపల్లి



పట్టణం బైపాస్ నిర్మాణం ,ఐడికుడ నుండి గట్టుప్పల వరకు రోడ్డు వెడల్పు పనులతో పాటు కనగల్ నుండి మాల్ రోడ్డు పునరుద్ధరణ పనులకు సంబంధించి ఆర్‌అండ్‌బి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. వీటితోపాటు నియోజవర్గంలో రోడ్డు కనెక్టివిటిని పటిష్టం చేయడానికి కావలసిన ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో భద్రత,నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెల్పి చెప్పారు.పనుల నిర్మాణంలో ఎప్పటికపుపడు మానిటరింగ్ ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ నల్లగొండ ఎస్ఈ తిరుపతిరెడ్డి,డిఈ సుధాకర్‌లు పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండాలి

### -సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చే వారికి రోగ నిర్ధారణ పరీక్షలు చేసిన తదుపరి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్



హాస్పిటల్‌ని సందర్శించి డాక్టర్లతో సీజనల్ వ్యాధులపై, రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణపై, ఫార్మసి స్టోర్, బ్లడ్ బ్యాంక్ కేంద్ర నిర్వహణపై, ఓపి, ఐపి సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సూపరిటిడెంట్ డాక్టర్ శ్రీకాంత్, రెసిడెన్సీ మెడికల్ అధికారి డాక్టర్ జనార్దన్, డాక్టర్ గిరిధర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ తరుణి, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

*నడిగూడెం,ఆగష్టు14, ప్రభాతవార్త :*



నశాముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యనిర్మూలన అంశంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. మాదకద్రవ్యాలను తీసుకుంటే జరగబోయే పరిణామాలను ఐసీడీఎస్ అధికారులు వివరించారు. రోజు రోజుకు మాదకద్రవ్యాల అమ్మకాలు, కొనుగోళ్లు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు కొండలమ్మ, శకుంతల, సబిత, కవిత, స్వర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



భారత స్వాతంత్ర దినోత్స వ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద గల పెరేడ్ గ్రౌండ్ నందు జరగబోయే 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరుగుతున్న ఏర్పాటును ఎడిషినల్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర వేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరన చేసి ప్రసంగిస్తారు. జరగబోయే స్వతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, జెడ్పి సీఈఓ అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీధర్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

